www.vishalabharati.com
epaper:vishalabharati.com

శనివారం, 27-04-2023
హైదరాబాద్.
సంచిక: 2, సంపుటి: 195

# విశాల భారతి

తెలుగు దిన పత్రిక



## ఈవీఎం ఓట్లతో వీవీప్యాట్ల స్లిప్పులను
## 100 శాతం సరిపోల్చడం కుదరదు

- సుప్రీం కోర్టు కీలక తీర్పు
- వ్యవస్థను గుడ్డిగా, అపనమ్మకంతో చూడొద్దు: జస్టిస్ దీపాంకర్ దత్తా
- ఈవీఎంలపై సుప్రీం తీర్పు విపక్షాలకు గట్టి చెంపదెబ్బ : ప్రధాని మోడీ
- ఈవీఎంలపై మా పోరాటం ఆగదు : ఎస్పీ చీఫ్ అఖిలేష్ యాదవ్

వివరాలు 2లో

# రేవంత్ .. ఎక్కడున్నావ్?

- రాజీనామా పత్రంతో రాకపోతే తోకముడిచినట్టే..
- దేవుళ్లపై ప్రమాణం చేసి మందిని ముంచుతావా?
- రిజైన్ లెటర్లు మేధావుల దగ్గర పెడతామన్నాం
- హామీలు అమలు చేస్తే నా లెటర్ స్పీకర్ కు ఇవ్వాలని చెప్పా
- అమలు చేయకపోతే రేవంత్ లేఖ గవర్నర్ కు ఇవ్వాలి కానీ ముఖ్యమంత్రి రాలేదు
- అమరవీరుల స్థూపం వద్ద సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్ రావు

**విశాలభారతి,స్టేట్ బ్యూరో:**

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సవాల్‌ను స్వీకరించి తన రాజీనామా పత్రంతో అమరుల స్థూపం వద్దకు వచ్చానని సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్ రావు అన్నారు. దేవుళ్లపై ప్రమాణాలు చేసి ప్రజలను మోసంచేసేందుకు సీఎం రేవంత్ ప్రయత్నిస్తున్నారని విమర్శించారు. ప్రజలకు ఇచ్చిన హామీలు నిజమైతే గన్‌పార్క్ వద్దకు ముఖ్యమంత్రి రావాలని డిమాండ్ చేశారు. మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్, ఎమ్మెల్యేలు కాలేరు వెంకటేశ్, వివేకానంద, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజుతో ఆయన హరీశ్ రావు అసెంబ్లీ ఎదురుగా ఉన్న గన్‌పార్క్ వద్దకు వచ్చారు. అనంతరం అమరవీరులకు నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ఇద్దరి రాజీనామా పత్రాలను మేధావుల చేతుల్లో పెడదామన్నారు. ఆగస్టు 15లోగా రుణమాఫీ, ఆరు గ్యారంటీలు అమలు చేయాలన్నారు. హామీలు అమలు చేస్తే తన రాజీనామా లేఖను స్పీకర్‌కు ఇవ్వాలని చెప్పారు. అమలు చేయకపోతే రేవంత్ రెడ్డి తన రాజీనామా లేఖను గవర్నర్‌కు ఇవ్వాలన్నారు. రాజీనామాకు ముందుకు రావట్లేదంటే ప్రజలను మోసగించినట్లేనని విమర్శించారు. ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయించడమే తమ కర్తవ్యమని వెల్లడించారు. ఆరు గ్యారంటీలపై తొలి సంతకం పెడతామని మోసగించారని చెప్పారు. ప్రజలను మోసం చేసినందుకుగాను బేషరతుగా క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. అంతకుముందు తన నివాసం వద్ద మీడియాతో మాట్లాడుతూ.. హామీలు అమలు చేయకుండా కాంగ్రెస్ పార్టీ ప్రజలను మోసం చేసిందని హరీశ్ రావు అన్నారు. బాండు పేపర్లు, సోనియా పేరుతో లేఖ ఇచ్చి మాట తప్పారని ఆగ్రహం వ్యక్తంచేశారు. బాండ్లకు కాలం చెల్లిందని సీఎం రేవంత్ రెడ్డి దేవుడిపై ప్రమాణాలు చేస్తున్నారని విమర్శించారు. తన ఎమ్మెల్యే పదవి కంటే ప్రజలకు మేలు జరిగితే మంచిదేనని చెప్పారు. ఆగస్టు 15లోగా రుణమాఫీ, 6 గ్యారంటీలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఆరులో ఐదు గ్యారంటీలు అమలు చేశామని చెప్పడం బోగస్ అని విమర్శించారు.







## ఆగస్ట్ 15 తర్వాత సిద్దిపేటకు
# శని వదులుతుంది

- హరీశ్.. ఇప్పడెందుకు అమరవీరుల స్థూపం గుర్తొచ్చింది
- రైతు రుణమాఫీ చేసి తీరుతాం.. లేకుండా మాకు అధికారమెందుకు?
- 14 సీట్లలో కాంగ్రెస్ గెలిచి తీరాలి
- సోషల్ మీడియా కార్యకర్తల కష్టంతో కాంగ్రెస్ కు పవర్
- 12 సీట్లను గెలిపిస్తే అధికారం వస్తుందని కేటీఆర్ అంటున్నారు
- మేమేమైనా అల్లాటప్పాగా కూర్చున్నామా?
- సీఎం రేవంత్ రెడ్డి కామెంట్లు

**విశాలభారతి,స్టేట్ బ్యూరో:**

పార్టీ నాయకులు, ప్రజలకు కాంగ్రెస్ సోషల్ మీడియా కార్యకర్తలు అనుసంధానకర్తలుగా వ్యవహరిస్తున్నారని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. లోక్‌సభ ఎన్నికల్లో రాష్ట్రంలో 14 సీట్లలో విజయమే లక్ష్యంగా పనిచేయాలని పిలుపునిచ్చారు. ప్రతి నిమిషం అలర్ట్‌గా ఉండాలన్నారు. హైదరాబాద్‌లో కాంగ్రెస్ సోషల్ మీడియా కార్యకర్తలతో జరిగిన సమావేశంలో సీఎం మాట్లాడారు. ఈ సందర్భంగా బీజేపీ, బీఆర్ఎస్పై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. సోషల్ మీడియా కార్యకర్తల రెక్కల కష్టంతో ఏర్పడిన ప్రభుత్వమిదని.. దాన్ని వారే కాపాడుకోవాలన్నారు.

### రిజర్వేషన్ల రద్దుకు బీజేపీ కుట్ర

"రాష్ట్రంలో జరిగిన అసెంబ్లీ సెమీఫైనల్స్ మాత్రమే. ఇప్పుడు ఫైనల్స్ ఆడుతున్నాం.

మిగతా 2లో



## 70 కోట్ల మంది ప్రజల సంపదను
# 22 మందికి కుదించారు

- ప్రధాని ప్రసంగంలో ఏడ్చే ఛాన్స్
- అగ్నివీర్ పథకాన్ని రద్దు చేస్తాం
- కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ

**విశాలభారతి,నేషనల్ బ్యూరో:**

ఎన్నికల ప్రచారంలో ప్రధాని నరేంద్ర మోదీ భయపడుతున్నారని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ఎద్దేవా చేశారు. మరికొద్ది రోజుల్లో ప్రధాని మోదీ ఎన్నికల ప్రసంగం చేస్తున్న వేదికపైనే కన్నీళ్లు పెట్టే అవకాశం ఉందని జోస్యం చెప్పారు. దేశంలో పేదరికం, నిరుద్యోగం, ధరల పెంపు వంటి ప్రధాన సమస్యలు ఉన్నాయని అన్నారు. ఈ సమస్యల నుంచి ప్రజల దృష్టిని మోదీ వివిధ మార్గాల ద్వారా మళ్లిస్తున్నారని ఆరోపించారు. కర్ణాటకలోకి విజయపుర జరిగిన బహిరంగ సభలో ప్రధాని మోదీ లక్ష్యంగా రాహుల్ విమర్శలు గుప్పించారు. ప్రధాని మోదీ పేదల వద్ద ఉన్న డబ్బును లాక్కుని, కొందరిని మాత్రమే కోటీశ్వరులను చేశారని రాహుల్ ఆరోపించారు. దేశంలోని 70 కోట్ల మంది ప్రజల సంపదకు

మిగతా 2లో

## ప్రాణ హాని ఉంది రక్షించండి - వీవీ లక్ష్మీ నారాయణ

వివరాలు 2లో



## ఐఎన్‌సీ ఇటలీ నేషనల్ కాంగ్రెస్

- దేశానికి పట్టిన దరిద్రం ఆ పార్టీ
- అన్ని సమస్యలకు కారణం అదే
- జిన్నా ముస్లిం లీగ్ లా రూపాంతరం
- కాంగ్రెస్ అధికారంలోకి వస్తే దేశాన్ని ముంచడం ఖాయం
- కేసీఆర్ నువ్ ఫాంహౌజ్ లోనే ఉండిపో
- కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి

వివరాలు 2లో

## రైతు బంధు
# 15 వేలు వచ్చిందా?

- రుణమాఫీ అయ్యిందా?
- కాంగ్రెస్ వచ్చి ఐదునెలలైనా ఏంచేస్తోంది?
- తులం బంగారం వచ్చిందా?
- మహిళలకు 2500 వచ్చాయా?
- పాలమూరులో ప్రజలకు కేసీఆర్ ప్రశ్నలు
- రాలేదు.. కాలేదు.. ఇవ్వలేదు అంటూ జనం జవాబులు



**విశాలభారతి,స్టేట్ బ్యూరో:**

మాకు ఓటువేస్తే క్షణాలమని అన్నీ చెస్తామని కాంగ్రెస్ చెప్పింది. మరి రైతుబంధు అందరికీ వచ్చిందా..? రూ.15వేలు ఇస్తామన్నడు ఇచ్చారా..? రూ.2లక్షల రుణమాఫీ అయ్యిందా? లేకపోతే గోవిందనేనా..? అని బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ అని ప్రశ్నించగా.. గోవిందనే అంటూ జనం నినదించారు. బస్‌యాత్రలో భాగంగా కేసీఆర్ మూడోరోజు మహబూబ్‌నగర్‌లో పర్యటించారు. ఈ సందర్భంగా క్లాక్‌టవర్ వద్ద జరిగిన సమావేశంలో పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 'ఇవాళ వీళ్లు, వాళ్లూ అందరూ మనకూ ఎవరూ ఏం చేయలేదు. కాంగ్రెస్ గవర్నమెంట్ వచ్చి ఐదునెలలాయే. ఆనాడు ఏం చెప్పారు ? మాకు ఓటు వేస్తే మొత్తం క్షణాలమీద చేస్తమని

మిగతా 2లో

# ప్రశాంతంగా లోక్ సభ రెండో విడత పోలింగ్

- 13 రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల్లో 88 లోక్‌సభ స్థానాల్లో పోలింగ్
- త్రిపుర 77.53%
- ఉత్తర ప్రదేశ్ 52.74%



**విశాలభారతి,నేషనల్ బ్యూరో:**

లోక్సభ ఎన్నికల్లో భాగంగా జరిగిన రెండో విడత పోలింగ్ పూర్తైంది. 13 రాష్ట్రాల పరిధిలోని 88 లోక్సభ స్థానాలకు ఉదయం 7గంటలకు మొదలైన పోలింగ్ సాయంత్రం ముగిసింది. ఛత్తీస్‌గఢ్‌లోని పలు సమస్యాత్మక ప్రాంతాల్లో 3 గంటలకే పోలింగ్ ముగించారు. సమయం ముగిసినప్పటికీ పోలింగ్ కేంద్రాల వద్ద క్యూలైన్లలో వేచి

మిగతా 2లో

# ఈవీఎం ఓట్లతో వీవీప్యాట్ల స్లిప్పులను 100 శాతం సరిపోల్చడం కుదరదు

**విశాలభారతి, నేషనల్ బ్యూరో:**



ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల్లో(ఈవీఎం) నమోదైన ఓట్లతో 100 శాతం వీవీప్యాట్ల స్లిప్పులను సరిపోల్చి లెక్కించాలన్న పిటిషన్లను సుప్రీంకోర్టు తిరస్కరించింది. ఈ మేరకు జస్టిస్ సంజీవ్ ఖన్నా, జస్టిస్ దీపాంకర్ దత్తాతో కూడిన ద్విసభ్య ధర్మాసనం ఒకే అభిప్రాయంతో రెండు తీర్పులు వెలువరించింది. అంతకుముందు రిజర్వ్ చేసిన తీర్పున ధర్మాసనం శుక్రవారం వెలువరించింది.అంతకుముందు ఈవీఎంల్లో నమోదైన ఓట్లతో 100 శాతం వీవీ ప్యాట్ల స్లిప్పులను సరిపోల్చి లెక్కించాలన్న ఈ పిటిషన్లపై ఇటీవల సుప్రీంకోర్టు విస్తృతంగా విచారణ జరిపింది. ఈ సందర్భంగా ప్రొటోకాల్‌లు, సాంకేతిక అంశాలపై ఎన్నికల సంఘానికి పలు ప్రశ్నలు సంధించిన ధర్మాసనం, ఈసీ నుంచి సమగ్ర వివరణ తీసుకుంది. అనంతరం తీర్పును రిజర్వ్ చేసింది. తాజాగా సుప్రీం కోర్టు ఎన్నికల సంఘానికి రెండు ఆదేశాలు జారీ చేసింది. ఈవీఎంల్లో సింబల్ లోడింగ్ ప్రక్రియ పూర్తైన తర్వాత ఆ యూనిట్లను సీల్ చేయాలని తెలిపింది. దాన్ని కనీసం 45 రోజుల పాటు భద్రపర్చాలని పేర్కొంది. ఫలితాల ప్రకటన తర్వాత అభ్యర్థులు 7రోజుల్లోపు తమ అభ్యంతరాలను తెలియజేయాలని తెలిపింది. అప్పుడు ఇంజినీర్ల బృందం మైక్రో కంట్రోలర్ ఈవీఎంలో బర్న్ చేసిన మెమొరీని తనిఖీ చేయాలని పేర్కొంది. ఈ వెరిఫికేషన్‌కు అయ్యే ఖర్చులను అభ్యంతరాలు లేవనెత్తిన అభ్యర్థులే భరించాలని వెల్లడించింది. ఒకవేళ ఈవీఎం ట్యాంపర్ అయినట్లు తేలితే ఖర్చులు వారికి తిరిగి ఇవ్వాలని సూచించింది.

## వ్యవస్థను గుడ్డిగా, అపనమ్మకంతో చూడొద్దు

ఒక వ్యవస్థను గుడ్డిగా అపనమ్మకంతో చూడటం, అనవసర అనుమానాలకు దారి తీస్తుందని జస్టిస్ దీపాంకర్ దత్తా అభిప్రాయపడ్డారు. ఇక, కౌంటింగ్ సమయంలో పేపర్ స్లిప్‌లను లెక్కించేందుకు ఎలక్ట్రానిక్ మెషీన్‌ను ఉపయోగించాలన్న పిటిషనర్ల సూచనను పరిశీలించాలని జస్టిస్ ఖన్నా ఈసీకి తెలిపారు. అంతేగాక, ప్రతి పార్టీ పక్కన గుర్తుతో పాటు బార్ కోడ్ కూడా ఏర్పాటు చేసే అంశాన్ని పరిశీలించాలని సూచించారు.

## ప్రశాంత్ భూషణ్ స్పందన

కాగా సుప్రీంకోర్టు తీర్పుపై న్యాయవాది ప్రశాంత్ భూషణ్ స్పందించారు. 'ఈవీఎంలకు ప్రోగ్రామబుల్ మెమరీ ఉందని మేము సుప్రీంకోర్టుకు చెప్పాం. ఎందుకంటే అందులో సింబల్ లోడింగ్ జరుగుతుంది. హానికరమైన ప్రోగ్రామ్ను అప్ లోడ్ చేస్తే వాటిని మార్చవచ్చు. అందుకే వీవీప్యాట్ పేపర్ ట్రయల్ ఆడిట్ చేయడం చాలా అవసరం. సుప్రీంకోర్టు మా డిమాండ్లన్నింటినీ తిరస్కరించింది.' అని ప్రశాంత్ భూషణ్ తెలిపారు.

## ఈవీఎంలపై సుప్రీం తీర్పు విపక్షాలకు గట్టి చెంపదెబ్బ : ప్రధాని మోదీ

ఈవీఎంలలో నమోదైన ఓట్లతో 100 శాతం వీవీప్యాట్ల స్లిప్పులను సరిపోల్చి లెక్కించాలంటూ దాఖలైన పిటిషన్లపై సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును ప్రధాని నరేంద్ర మోదీ స్వాగతించారు. ఓట్ల క్రాస్ వెరిఫికేషన్పై సుప్రీం కోర్టు తీర్పును కాంగ్రెస్ నేతృత్వంలోని ఇండియా కూటమికి గట్టి ఎదురుదెబ్బగా అభివర్ణించారు. ఈవీఎంలపై అపనమ్మకం సృష్టించినందుకు ప్రతిపక్షాలు ప్రజలకు క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు.

## ఈవీఎంలపై మా పోరాటం ఆగదు ఎస్పీ చీఫ్ అఖిలేష్ యాదవ్

ఎన్నికల కౌంటింగ్ ప్రక్రియలో మొత్తం వీవీప్యాట్ స్లిప్‌లను లెక్కించాలన్న పిటిషన్‌ను సుప్రీంకోర్టు తిరస్కరించిన నేపథ్యంలో ఎస్పీ చీఫ్ అఖిలేష్ యాదవ్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఈవీఎంలకు వ్యతిరేకంగా జరిగే పోరాటం ముగిసిపోదని అఖిలేష్ వ్యాఖ్యానించారు. ఇది దీర్ఘకాలిక పోరాటమని ఆయన స్పష్టం చేశారు. ఈవీఎంలపై సర్వోన్నత న్యాయస్థానం తీర్పును అందరూ అంగీకరించినా పోలింగ్ మెషీన్లకు వ్యతిరేకంగా జరిగే పోరాటం ఆగబోదని స్పష్టం చేశారు. వీవీప్యాట్, ఈవీఎంలపై మున్ముందు సుదీర్ఘ పోరాటం సాగుతుందని అన్నారు. ప్రపంచంలోని పలు దేశాలు ఈవీఎంలను విశ్వసించడం లేదని, వాటిని ఎన్నికల ప్రక్రియలో ఉపయోగించడాన్ని పరిగణనలోకి తీసుకోవడం లేదని అఖిలేష్ పేర్కొన్నారు. ఈవీఎంల వాడకాన్ని రాజ్యాంగ విరుద్ధమని జర్మనీ సహా పలు దేశాలు వ్యవహరిస్తున్నాయని గుర్తుచేశారు.

# ఐఎన్‌సీ ఇటలీ నేషనల్ కాంగ్రెస్

**విశాలభారతి,స్టేట్ బ్యూరో :**

ఐఎన్‌సీ అంటే ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ కాదని, ఇటలీ నేషనల్ కాంగ్రెస్ అని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ఘాటు విమర్శలు చేశారు. నాంపల్లి బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. దేశంలోని అన్ని సమస్యలకు కారణం కాంగ్రెస్ అని ధ్వజమెత్తారు. దేశంలో కాంగ్రెస్ వాడుతున్న భాషతో నేతలు మరింత దిగజారి ప్రవర్తిస్తున్నారన్నారు. కాంగ్రెస్ బ్రిటీష్ వారసత్వాన్ని ఇంకా కొనసాగిస్తోందని విరుచుకుపడ్డారు. బ్రిటీష్ ప్రతినిధిగా ఇటలీకి చెందిన సోనియాగాంధీని దేశంపై రుద్దే ప్రయత్నం చేశారని, కానీ.. ఆమె ప్రధాని అవ్వకుండా బీజేపీ అడ్డుకుందన్నారు. దేశానికి పట్టిన దరిద్రం కాంగ్రెస్ అని తీవ్రస్థాయిలో కిషన్ రెడ్డి మండిపడ్డారు. పదేళ్ల క్రితం ఇటలీ కాంగ్రెస్ ను ప్రజలు వదిలించుకున్నారని పేర్కొన్నారు. మరోసారి ఈ ఇటలీ నేషనల్ కాంగ్రెస్ అనే దరిద్రాన్ని ప్రజలు దగ్గరకు రానివ్వరని ధీమా వ్యక్తంచేశారు. మరోసారి మోడీ ప్రభుత్వం వస్తే రిజర్వేషన్లు ఉండవని కాంగ్రెస్ వితండవాదం చేస్తోందని, కుర్చీ కోసం ఇలాంటి కుప్పి గంతులు వేస్తున్నారని ఆయన మండిపడ్డారు. కాంగ్రెస్ బ్రిటీష్ వారసత్వాన్ని, బ్రిటీష్ ఆచార వ్యవహారాలు, సంప్రదాయాన్ని కొనసాగిస్తోందని పేర్కొన్నారు. కాంగ్రెస్ ఇటలీ కోసం పుట్టిందని, ఇప్పుడు ఇటలీ కోసం చస్తోందన్నారు. ముస్లిం రిజర్వేషన్లను ఏ ప్రాతిపదికన తీసుకొచ్చారో కాంగ్రెస్ నేతలు సమాధానం చెప్పాలని కిషన్ రెడ్డి ప్రశ్నించారు. జిన్నా ముస్లిం లీగ్ లా కాంగ్రెస్ రూపాంతరం చెందిందని పేర్కొన్నారు. సిగ్గులేని పార్టీ కాంగ్రెస్ అని మండిపడ్డారు. 370 ఆర్టికల్ కారణంగా జమ్మూలోనే 42 వేల మంది ప్రాణాలు బలిగొన్న పార్టీ కాంగ్రెస్ అని ధ్వజమెత్తారు. అక్కడ ఉన్న జిన్నా రాజ్యాంగాన్ని తొలగించి ఆర్టికల్ 370 ని అమలుచేసింది బీజేపీ అని పేర్కొన్నారు. ఎమర్జెన్సీ సమయంలో ప్రజాస్వామ్యాన్ని కాలరాసింది కాంగ్రెస్ అని, ఇవ్వాళ వారు ప్రజాస్వామ్యం గురించి మాట్లాడుతారా? అని విరుచుకుపడ్డారు. తెలంగాణలో బీసీల రిజర్వేషన్లకు గండి కొడుతున్నది ఎవరో రేవంత్ చెప్పాలని ఆయన ప్రశ్నించారు. ముస్లింలను తీసుకొచ్చి బీసీలుగా మారుస్తున్నారని, దీని వల్ల బీసీలకు అన్యాయం జరిగినట్టే కదా అని ఆయన ప్రశ్నించారు. హైదరాబాద్ లో బీసీలు లేరా? వారు కార్పొరేటర్లు కావద్దా అని ఫైరయ్యారు. రిజర్వేషన్లు తొలగిస్తామని బీజేపీపై మతి భ్రమించి మాట్లాడుతున్నారా? మదమెక్కి మాట్లాడుతున్నారా? అని కిషన్ రెడ్డి తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. బీఆర్ఎస్, ఎంఐఎం బీసీ సీట్లను ముస్లింలకు కేటాయించిందని, ముస్లిం రిజర్వేషన్లు రద్దు చేశాక రేవంత్ రెడ్డి రిజర్వేషన్లపై మాట్లాడాలన్నారు. సిగ్గులేకుండా ఓట్ల కోసం దగాకోరు రాజకీయాలు చేస్తున్నారన్నారు. తమది పక్కా లోకల్ పార్టీ అని, కాంగ్రెస్.. పక్కా ఇటలీ పార్టీ అని విరుచకుపడ్డారు. కాంగ్రెస్.. కు కనుచూపు మేరలో కూడా అధికారంలోకి వచ్చే అవకాశం లేదని అభిప్రాయాన్ని కిషన్ రెడ్డి వ్యక్తంచేశారు. ఒకవేళ వస్తే దేశాన్ని ముంచడం ఖాయమన్నారు. బీజేపీపై చార్జిషీట్ వేస్తారా? అంటూ ధ్వజమెత్తారు. అంబేద్కర్ బతికి ఉన్న సమయంలో, మరణం తరువాత కూడా కాంగ్రెస్ అవమానించిందని దుయ్యబట్టారు. కానీ పంచ తీర్థాల పేరుతో అంబేద్కర్ ను గౌరవించింది మోడీ ప్రభుత్వమని కొనియాడారు. తాము ఈబీసీ రిజర్వేషన్లు తెచ్చామని, అలాంటిది తాము తొలగిస్తామా? అంటూ స్పష్టంచేశారు. తమది రిజర్వేషన్లు ఇచ్చే పార్టీ అని, తొలగించే పార్టీ కాదనే విషయాన్ని గుర్తుంచుకోవాలన్నారు. ముస్లిం రిజర్వేషన్లను తాము బరా బర్ రద్దు చేస్తామని కిషన్ రెడ్డి తెలిపారు. రాహుల్ గాంధీ వయస్సు అయిపోయిందని, టీషర్టు వేసుకున్న మాత్రాన యువకుడు కాదని సెటైర్లు వేశారు. ఆయన వెంట యువకులు కూడా తిరగరన్నారు. ఇకపోతే తెలంగాణను 10 ఏండ్లలో సర్వ నాశనం చేసింది కేసీఆర్ అని విమర్శలు చేశారు. కేసీఆర్.. ఫామ్ హౌజ్ లో ఉండిపోవాలని కోరారు. కాంగ్రెస్ ఇచ్చిన హామీలే.. ఆ పార్టీకి భస్మాసుర హస్తంగా మారుతున్నాయన్నారు. ఒట్లు పెట్టినంత మాత్రాన ఓట్లు పడవనే విషయాన్ని రేవంత్ రెడ్డి గుర్తుంచుకోవాలని చురకలంటించారు. పార్లమెంట్ ఎన్నికల తర్వాత తన కుర్చీ ఎక్కడ పోతుందో అని భయపడి రేవంత్ నోటికొచ్చినట్లుగా మాట్లాడుతున్నాడని, ఆ భయంతోనే కాంగ్రెస్ పెద్దల మన్ననలు పొందాలని చూస్తున్నాడన్నారు. ఇదిలా ఉండగా ఈ సమావేశం అనంతరం నిజామాబాద్ మాజీ ఎంపీ రాంగోపాల్ రెడ్డి తనయుడు.. ముదుగంటి వెంకట శ్రీనివాస్ రెడ్డి బీజేపీలో చేరారు. కాగా ఆయనకు కిషన్ రెడ్డి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.



# బీజేపీతోనే దళితులకు మేలు

## బండి సంజయ్

**విశాలభారతి,స్టేట్ బ్యూరో:**



దేశంలోని దళితులకు తమ ప్రభుత్వంలోనే మేలు జరిగిందని బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి బండి సంజయ్ తెలిపారు. అంబేద్కర్‌ను అడుగడుగున అవమానిస్తున్న పార్టీ కాంగ్రెస్ అని ఆరోపించారు. కరీంనగర్ జిల్లాలోని పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఎస్సీ మోర్చా కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. దేశంలో దళితులకు బీజేపీ ప్రభుత్వంలోనే అత్యధికంగా గౌరవం లభించిందని బండి సంజయ్ అన్నారు. ఏకంగా రాష్ట్రపతి పదవిలోనే కూర్చోపెట్టామని గుర్తు చేశారు. పేదలకు గురించి ఆలోచిస్తూ గ్రామీణ ప్రాంతాలను అభివృద్ధి చేశామని తెలిపారు. సంక్షేమ పథకాలు అందిస్తూ సంవత్సరానికి లక్షకు పైగా దళితులను వ్యాపారస్తులను చేస్తున్నామని పేర్కొన్నారు. అంబేద్కర్‌ను అడుగడుగున అవమానిస్తున్న పార్టీ కాంగ్రెస్ అని ఆరోపించారు. ఆయన ఆలోచనలకు వ్యతిరేకంగా దేశంలో హస్తం పార్టీ పని చేసిందని వివరించారు. వారిని ఓటు బ్యాంక్‌గా వాడుకుందే తప్పా చేసిందేమీ లేదని వ్యాఖ్యానించారు.మంత్రి కేటీఆర్, బీఆర్ఎస్‌పై చేసిన ఆరోపణలపై ఆ పార్టీ నేతలు కర్నె ప్రభాకర్, దాసోజు శ్రవణ్ ఈసీకి ఫిర్యాదు చేశారు. దీనికి స్పందించిన ఎన్నికల కమిషన్, రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి ద్వారా నివేదిక తెప్పించుకుంది. కొండా సురేఖ చేసిన వ్యాఖ్యలను జిల్లా ఎన్నికల అధికారి ఆంగ్లంలోకి అనువదించి పంపించారు. కొండా సురేఖ చేసిన వ్యాఖ్యలను పరిశీలించిన ఈసీ ఆమెకు హెచ్చరికలు జారీ చేసింది. జైలుకు వెళ్లడం ఖాయమన్న భయంతోనే కేటీఆర్ మాట్లాడుతున్నారన్న మంత్రి వ్యాఖ్యలను కూడా ఈసీ పేర్కొంది. ఇలాంటి నిరాధార ఆరోపణలు ప్రతిపక్ష పార్టీ, నేత ప్రతిష్టకు భంగం కలిగించేలా ఎన్నికల ప్రక్రియకు అంతరాయంగా ఉన్నాయని ఈసీ వెల్లడించింది. ఇది ఎన్నికల కోడ్ ఉల్లంఘనేనని ఇక ముందు జాగ్రత్తగా ఉండాలని మంత్రిని ఈసీ హెచ్చరించింది



# భారత్ బయోటెక్‌ను సందర్శించిన ఉపరాష్ట్రపతి ధన్‌ఖడ్

**విశాలభారతి,స్టేట్ బ్యూరో:**

రాష్ట్రంలో ప్రఖ్యాతిగాంచిన భారత్ బయోటెక్ సంస్థను దేశ ఉప రాష్ట్రపతి జగదీప్ ధన్‌ఖడ్ ఆయన సతీమణి సుదేశ్ ధన్‌ఖడ్‌తో కలిసి సందర్శించారు. సంస్థ ఆవరణంలో ఉన్న ఔషధ మొక్కలకు ఉపరాష్ట్రపతి, గవర్నర్ రాధాకృష్ణన్ నీళ్లు పోశారు. సవాళ్ల సమయంలో సంస్థ అంకిత భావాన్ని స్థితిస్థాపకతను కొనియాడారు.రాష్ట్ర పర్యటనకు వచ్చిన ఆయనకు మొదటిగా గవర్నర్, మంత్రి పొన్నం ప్రభాకర్, సీఎస్ శాంతికుమారి బేగంపేట విమానాశ్రయంలో స్వాగతం పలికారు. అనంతరం భారత్ బయోటక్‌కు వెళ్లారు. సంస్థ పరిశోధనలు, తయారుచేస్తున్న వ్యాక్సిన్ల గురించి భారత్ బయోటెక్ ఛైర్మన్ డాక్టర్ కృష్ణ ఎల్లా, ఎండీ సుచిత్ర ఎల్లా వివరించారు. సంస్థ సేవలను ఉప రాష్ట్రపతి మెచ్చుకున్నారు. పరిశ్రమ, విద్యాసంస్థలు తదితర అన్ని రంగాలలో మరింత పరిశోధనలకు మద్దతునిచ్చేలా సహకారం అందించాలని కోరారు



# రైతు బంధు 15 వేలు వచ్చిందా?

**మొదటిపేజీ తరువాయి**

చెప్పారు. రైతుబంధు అందరికీ వచ్చిందా?' అని కేసీఆర్ ప్రశ్నించారు. రాలేదని జనం నినదించారు. కేసీఆర్ రూ.5వేలు ఇస్తున్నడు. కేసీఆర్ రూ.10వేలు ఇస్తున్నడు. 'నేను రూ.15వేలు ఇస్తా అన్నడు. మరి రూ.15వేలు వచ్చినయా?' అని అనగా రాలేదని గళమెత్తారు. 'రూ.2లక్షల రుణమాఫీ అయ్యిందా? గోవిందనేనా?' అని నినదించగా.. గ్యారంటీగా గోవిందనే అంటూ జనం కేసీఆర్‌తో గొంతుకలిపారు. 'వడ్లకు బోనస్ ఇస్తున్నరా? ఆడపిల్లలకు స్కూటర్లు కొని ఇస్తం అన్నరు కొని ఇచ్చారా? స్కూటీలు వచ్చాయా? స్కూటీలు రాలేదు కానీ లూటీలు వస్తున్నయ్. కల్యాణ లక్ష్మి రూ.లక్షల ఇస్తున్నడు.. నేనైతే తులం బంగారం కలిపి ఇస్తా అన్నడు. తులం బంగారం వచ్చిందా? మహిళలకు రూ.2500 వచ్చినయా? ఆసరా పెన్షన్ రూ.4వేలు అయ్యిందా? అంటూ ప్రశ్నించగా.. ఎవరికీ రాలేదని నినదించారు.

## ప్రతీ స్కీమ్‌లో దగా.. అన్ని రకాలుగా నాశనమే..

'రెసిడెన్షియల్ పాఠశాలలు ప్రారంభించాం. కాంగ్రెస్ పాలనలో నలుగురు విద్యార్థులు చనిపోయారు. అక్కడ విషాహారం పెడుతున్నరు. వాటిని చూసే దిక్కులేదు. విద్యార్థులకు ఫీజు రీయింబర్స్‌మెంట్ స్కీమ్ ఇస్తలేరు. ఐదునెలల నుంచి రూపాయి లేదు. అప్పుడు మనం రూ.20లక్షల అంబేద్కర్ ఓవర్‌సీస్ స్కాలర్‌షిప్ పెట్టినం. ఐదునెలల నుంచి బంద్ పెట్టారు. ఈ విధంగా ప్రతి విషయంలో మోసం. ప్రతీ స్కీమ్‌లో ధగా.. అన్ని రకాలుగా నాశనం చేస్తున్నరు. చేనేత కార్మికులకు రూపాయి ఇవ్వడం లేదు. త్రిఫ్ట్ స్కీమ్ బంద్ చేశారు. అన్నిరకాలుగా భయంకరమైన బాధలు పెడుతున్నరు. నా ప్రాణం ఉన్నంత వరకు నా కండ్ల ముందటనే.. తెలంగాణను ఇలా నాశనం చేస్తామంటే కేసీఆర్ యుద్ధం చేస్తడు తప్పడు నిద్రపోడు. ఆనాడు అంత కష్టపడి.. ప్రాణాలకు తెగించి.. చచ్చిపోయినా ఫర్వాలేదని ఆమరణ నిరాహార దీక్ష చేసి మీ అందరి తోడు తెలంగాణ తెచ్చిన. తెలంగాణ నా కండ్ల ముందటే నాశనమైపోతే చూస్తూ ఊరుకోవాల్నా? యుద్ధం చేద్దామా? కొట్లాడుదామా? ఎలాంటి పోరాటికైనా అందరూ తయారుగా ఉండాలి' అని కోరారు.

# ఆగస్ట్ 15 తర్వాత సిద్దిపేటకు శని వదులుతుంది

**మొదటిపేజీ తరువాయి**

సెమీస్‌లో బంగ్లాదేశ్ జట్టు లాంటి కేసీఆర్‌ను ఓడించాం. ఇప్పుడు పాకిస్థాన్ జట్టు లాంటి మోదీతో కొట్లాడాలి. బీజేపీ నేతలు అమిత్‌షా, జేపీ నడ్డా సహా ముఖ్యనేతలు తెలంగాణపై ముప్పేట దాడి చేస్తున్నారు. ప్రభుత్వ ఏజెన్సీలను ఉపయోగిస్తున్నారు. మతం పేరుతో రాజకీయాలు చేస్తున్నారు. ఇలాంటి అంశాలను సమయస్ఫూర్తితో తిప్పికొట్టాలి. దేవుడు గుడిలో ఉండాలి.. భక్తి గుండెల్లో ఉండాలి. భాజపాది ఆర్ఎస్ఎస్ భావజాలం.. దేశంలో రిజర్వేషన్లు రద్దు చేయాలని కుట్ర చేస్తున్నారు. కష్టపడి తెచ్చిన ప్రభుత్వాన్ని కూల్చేయాలని చూస్తున్నారు. రేవంత్ లేకపోతే చాలు.. ఎవరైనా ఫర్వాలేదు అనే పరిస్థితికి భారాస నేతలు వచ్చారు. లోక్‌సభ ఎన్నికల్లో 12 సీట్లలో గెలిపిస్తే ఏడాదిలో రాష్ట్రంలో ప్రభుత్వం ఏర్పాటు చేస్తామని కేటీఆర్ అంటున్నారు.. అదెలా సాధ్యం?ఇక్కడ అల్లాటప్పాగా కూర్చున్నామా? తండ్రి పేరు చెప్పుకొని కుర్చీలోకి వచ్చామా? ఇలాంటి వాటిపై అప్రమత్తంగా ఉంటూ కుట్రలను తిప్పికొట్టాలి. ఈ ఎన్నికలు దేశానికి అత్యంత అవసరం. రిజర్వేషన్లు రద్దు చేయాలనే ఉద్దేశంతోనే 400 సీట్ల నినాదాన్ని భాజపా చేస్తోంది. రిజర్వేషన్లు రద్దు చేసి ప్రభుత్వరంగ సంస్థలను అదానీ, అంబానీలకు అమ్మేసే కుట్ర జరుగుతోంది.

## కాళేశ్వరంలో దోచుకున్న రూ.లక్ష కోట్ల కంటే ఎక్కువా?

హరీశ్‌రావు మోసానికి ముసుగు అమరవీరుల స్థూపం. మోసం చేయాలనుకున్న ప్రతిసారీ ఆయనకు స్థూపం గుర్తొస్తుంది. హరీశ్ సవాల్‌ను స్వీకరించా.. ఆగస్టు 15లోపు రుణమాఫీ చేస్తానని చెప్పా. ఆ తేదీ తర్వాత సిద్దిపేటకు ఆయన శని వదిలిపోతుంది. ఈ మధ్యకాలంలో ఎప్పుడైనా అమరవీరుల స్థూపం వద్దకు వెళ్లారా? రైతు రుణమాఫీతో పాటు మిగతా అంశాలను పేర్కొంటూ తన మామ చెప్పిన సీస పద్యమంతా రాజీనామా లేఖలో రాసుకొచ్చారు. స్పీకర్ ఫార్మాట్‌లో లేకుంటే రాజీనామా చెల్లుతుందా? మళ్లీ చెప్తున్నా.. ఆగస్టు 15లోపు రుణమాఫీ చేస్తా. హరీశ్‌రావు రాజీనామా లేఖను రెడీగా పెట్టుకోవాలి. రుణమాఫీ చేయలేకపోతే మాకు అధికారమెందుకు?దానికి రూ.3040వేల కోట్లు అవుతుంది. కాళేశ్వరంలో మీరు దోచుకున్న రూ.లక్ష కోట్ల కంటే అది ఎక్కువా? హైదరాబాద్ చుట్టూ ఆక్రమించుకున్న వేలాది ఎకరాల కంటే ఎక్కువా?'' అని రేవంత్‌రెడ్డి ప్రశ్నించారు.

# ప్రశాంతంగా లోక్ సభ రెండో విడత పోలింగ్

**మొదటిపేజీ తరువాయి**

ఉన్నవారికి ఓటు వేసేందుకు అవకాశం కల్పించారు. సాయంత్రం 5 గంటల వరకు 61 శాతం పోలింగ్ నమోదైనట్లు ఎన్నికల సంఘం అధికారులు వెల్లడించారు.

## రాష్ట్రాల వారీగా పోలింగ్ శాతాలు ఇలా

ఓటర్ టర్న్ అవుట్ యాప్ ప్రకారం, సాయంత్రం 5గంటల వరకు అసోంలో 70.66 శాతం పోలింగ్ నమోదు కాగా బిహార్‌లో 53.03, ఛత్తీస్‌గఢ్ 72.13, జమ్ముకశ్మీర్ 67.22,కర్ణాటక 63.90,కేరళ 63.97, మధ్యప్రదేశ్ 54.83, మహారాష్ట్ర 53.51, మణిపుర్ 76.06,రాజస్థాన్ 59.19,త్రిపుర 77.53,ఉత్తర్రప్రదేశ్ 52.74,బంగాల్ 71.84 శాతం చొప్పున పోలింగ్ నమోదైంది.

రెండో విడతలో కేరళలోని 20 లోక్సభ స్థానాలకు ఒకేసారి పోలింగ్ జరగ్గా, కర్ణాటకలో 28 లోక్‌సభ స్థానాలకు 14చోట్ల పోలింగ్ జరిగింది. రాజస్థాన్‌లోని 25 స్థానాలకు తొలి విడతలో 12 సీట్లకు పోలింగ్ జరగ్గా, మిగిలిన 13 చోట్ల పూర్తి అయింది. ఉత్తర్రప్రదేశ్, మహారాష్ట్రలో 8 చొప్పున, అసోం, బిహార్లో ఐదేసి, మధ్యప్రదేశ్లో ఆరు, బంగాల్, ఛత్తీస్‌గఢ్లో మూడేసి, త్రిపుర, మణిపుర్, జమ్ముకశ్మీర్లో ఒక్కో స్థానానికి ఓటింగ్ జరిగింది.

## ఓటేశారు- స్ఫూర్తిని చాటారు!

ఎన్నికల్లో ఓటేసేందుకు ప్రజలు ఎండను సైతం లెక్క చేయకుండా పోలింగ్ కేంద్రాలకు పోటెత్తారు. కొత్త ఓటర్లతో పాటు కొత్తగా పెళ్లయిన జంటలు సంప్రదాయ వస్త్రధారణతో పలుచోట్ల పోలింగ్ కేంద్రానికి ఉత్సాహంగా వచ్చి ఓటేశారు. రాజకీయ, సినీ ప్రముఖులు తమ ఓటు హక్కు వినియోగించుకున్నారు. దివ్యాంగులు, వృద్ధులు పోలింగ్ కేంద్రాలకు తరలివచ్చి స్ఫూర్తిదాయకంగా నిలిచారు. ఈ విడత ఎన్నికల్లో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ, కేంద్రమంత్రి రాజీవ్ చంద్రశేఖర్, కేంద్ర మాజీమంత్రి శశి థరూర్, నటి హేమమాలినితోపాటు పలువురు ప్రముఖులు తమ అదృష్టాన్ని పరీక్షించుకున్నారు.



# ప్రాణ హాని ఉంది రక్షించండి

## వీవీ లక్ష్మీ నారాయణ

**విశాల భారతి, ఆంధ్ర ప్రదేశ్:**

జై భారత్ నేషనల్ పార్టీ అధ్యక్షుడు, సీబీఐ మాజీ జేడీ వీవీ లక్ష్మీ నారాయణ సంచలన ఆరోపణలు చేశారు. తనను చంపేందుకు ఏపీలోని విశాఖపట్నంలో కుట్ర జరుగుతోందని పేర్కొన్నారు. ఈ మేరకు శుక్రవారం విశాఖ పోలీస్ కమిషనర్ ఎ.రవిశంకర్ను కలిసి ఫిర్యాదు చేశారు. తనకు ప్రాణహాని ఉందని, రక్షణ కల్పించాలని సీపీని జేడీ కోరారు.గత ఎన్నికల్లో జేడీ లక్ష్మీనారాయణ జనసేన తరపున విశాఖ ఎంపీ అభ్యర్థిగా పోటీ చేసి ఓటమి పాలయ్యారు. ఇటీవల జై భారత్ నేషనల్ పార్టీని స్థాపించారు. లక్ష్మీ నారాయణ పార్టీకి పార్లమెంట్, అసెంబ్లీ నియోజకవర్గాల కామన్ సింబల్‌గా టార్చిలైట్ గుర్తును కేటాయిస్తూ ఎన్నికల సంఘం నిర్ణయం తీసుకుంది.

# 70 కోట్ల మంది ప్రజల సంపదను 22 మందికి కుదించారు

**మొదటిపేజీ తరువాయి**

22 మందికి మాత్రమే ప్రధాని మోదీ దోచి పెడుతున్నారని విమర్శించారు. దేశంలోని 40 శాతం సంపదను కేవలం ఒక్క శాతం మందే అనుభవిస్తున్నారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే అగ్నివీర్ పథకాన్ని రద్దు చేస్తామని యువతకు రాహుల్ హామీ ఇచ్చారు. భారత సైన్యాన్ని, సైనికులను అవమానించేలా అగ్నివీర్ పథకాన్ని తీసుకొచ్చారని, కాంగ్రెస్ అధికారంలోకి రాగానే దాన్ని రద్దు చేస్తామని అన్నారు. దేశంలోని యువత నుంచి ఆర్మీ ఉద్యోగాలను ప్రధాని మోదీ లాక్కున్నారని రాహుల్ ఆరోపించారు. కర్ణాటకకు ప్రధాని మోదీ అన్యాయం చేస్తున్నారని అన్నారు. కర్ణాటకలో బీజేపీ, జేడీఎస్ కలిసి లోక్సభ ఎన్నికల బరిలో దిగాయి. కాంగ్రెస్ ఒంటరిగానే పోటీ చేస్తోంది. ఎక్కువ సీట్లు దక్కించుకోవాలని కాంగ్రెస్, బీజేపీ పార్టీలు తీవ్రంగా శ్రమిస్తున్నాయి. బీజేపీ తరఫున ప్రధాని మోదీ, హోం మంత్రి అమిత్ షా ప్రచారం చేస్తున్నారు. అలాగే కాంగ్రెస్ తరఫున రాహుల్ గాంధీ, మల్లికార్జున ఖర్గే, కర్ణాటక సీఎం సిద్ధరామయ్య, డిప్యూటీ సీఎం డీకే శివకుమార్ అన్నీ తామై ప్రచారాన్ని హోరెత్తిస్తున్నారు.

# ప్రజలను మోసం చేయాలని హరీశ్ రావు

- రాజీనామా డ్రామా
- రుణమాఫీ హామీ నెలబెట్టుకుంటాం
- మెదక్‌లో బిఆర్ఎస్ డిపాజిట్ దక్కించుకోవాలి
- మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి

**విశాలభారతి,స్టేట్ బ్యూరో:**

ఆగస్టు 15న రుణమాఫీ హామీ నిలబెట్టుకుంటామని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి పేర్కొన్నారు. కాంగ్రెస్‌ను విమర్శించడం బీఆర్ఎస్ నేతలు మానుకోవాలని హితవు పలికారు. హరీశ్రావు సీఎం రేవంత్ రెడ్డికి సవాల్ విసిరానని గొప్పలు చెప్పుకుంటున్నారన్న ఆయన, ఎమ్మెల్యే పదవి వదులుకునేందుకు మాజీ మంత్రి భయపడుతున్నారని విమర్శించారు. హరీశ్ రావు నాటకాల రాయుడని, రాజీనామా డ్రామాతో మరోసారి ప్రజలను మోసం చేయాలని చూస్తున్నారని మండిపడ్డారు. గతంలో పెట్రోల్ పోసుకొని అగ్గి పెట్టె లేదని అమాయకులను చంపిన వ్యక్తి హరీశ్ రావన్న మంత్రి, ఇప్పుడు దొంగ రాజీనామా లేఖలు ఎందుకు ఇస్తున్నారంటూ దుయ్యబట్టారు. ఈ మేరకు హైదరాబాద్ లోటస్పాండ్లోని తన నివాసంలో మాట్లాడారు .ఈ క్రమంలోనే బీఆర్ఎస్ (అప్పటి టీఆర్ఎస్) గెలిస్తే తొలి సీఎం దళితుడని చెప్పిన కేసీఆర్, రెండుసార్లు అధికారంలోకి వచ్చినా ఆ హామీని నిలబెట్టుకోలేదని కోమటిరెడ్డి విమర్శించారు. ఎస్సీలకు మూడెకరాల పేరుతో మోసగించారని, ఉపాధి హామీ కూలీలకు కనీసం 100 రోజుల ఉపాధి కల్పించలేదని దుయ్యబట్టారు. బీఆర్ఎస్ హయాంలో పాలకులు చేసిన విధ్వంసాన్ని చక్కబెడుతూ పాలన సాగిస్తున్నామన్నారు. ఈ క్రమంలోనే అధికారంలో ఉన్నప్పుడు ఫాంహౌస్ నుంచి బయటకు రాని కేసీఆర్, ఇప్పుడు కర్ర పట్టుకుని బయటకు వస్తున్నారని ఎద్దేవా చేశారు. రాష్ట్రంలో బీఆర్ఎస్ పార్టీ మూతపడే స్థితికి వచ్చిందన్న మంత్రి, మెదక్‌లో భారత రాష్ట్ర సమితి కనీసం డిపాజిట్ దక్కించుకోవాలని సవాల్ విసిరారు.రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ఇప్పటికి 40 కోట్ల మంది మహిళలు ఆర్టీసీలో ఉచిత ప్రయాణం చేశారని కోమటిరెడ్డి వివరించారు. ఉద్యోగులకు ఒకటో తేదీన జీతాలు ఇస్తున్నామని, మార్చి 1 నుంచి జీరో విద్యుత్ బిల్లులు ఇస్తున్నామని తెలిపారు. కనీస పరిజ్ఞానం లేకుండా పాలించి, కేసీఆర్ ఇప్పుడు కొత్త నాటకాలాడుతున్నారని దుయ్యబట్టారు. 'సోనియా దేవత. ఆమె లేకపోతే తెలంగాణ వచ్చేది కాదు' అని గతంలో కేసీఆర్ చెప్పారన్న మంత్రి, అధికారం లేకపోయేసరికి ఇప్పుడు మానసికంగా ఇబ్బంది పడుతున్నారని ఎద్దేవా చేశారు.



# మరోసారి ఎంపీగా అవకాశం కల్పించండి

## రంజిత్‌రెడ్డి

**విశాలభారతి,హైదరాబాద్ :**

వేలకోట్లు ఉన్నా ప్రజాసేవ చేయలేని వ్యక్తి కొండా విశ్వేశ్వర్‌రెడ్డి అని కాంగ్రెస్ పార్టీ చేవెళ్ల ఎంపీ అభ్యర్థి రంజిత్‌రెడ్డి విమర్శించారు. మండలంలోని మల్కాపూర్, కరన్‌కోట్ గ్రామాల్లో ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డితో కలిసి శుక్రవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా రంజిత్‌రెడ్డి మాట్లాడుతూ కొండా విశ్వేశ్వర్‌రెడ్డికి ఓటువేసి అమూల్యమైన ఓటును వృథా చేసుకోవద్దని సూచించారు. బీజేపీ మత రాజకీయాలు చేస్తోందని ఆరోపించారు. ఆ పార్టీ గెలిస్తే ఉచిత పథకాలు ఇవ్వదన్నారు. బీజేపీ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్‌రెడ్డి గతంలో ఎంపీగా ఉన్నప్పుడు చేవెళ్లకు చేసిందేమీ లేదని ఎద్దేవా చేశారు. వేల కోట్లు ఉన్నా ప్రజలకు సేవ చేయలేదన్నారు. కరోనా సమయంలో ప్రజలను ఆదుకోలేదన్నారు. అంతెందుకు తన అపోలో ఆస్పత్రిలో ఒక్కరూపాయి బిల్లు కూడా తగ్గించలేదని దుయ్యబట్టారు. మరోసారి చేవెళ్ల ప్రజలు ఆశీర్వదించి ఎంపీగా గెలిపించాలని కోరారు. ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి సహకారంతో తాండూరు అభివృద్ధికి కృషిచేస్తానన్నారు. అదేవిధంగా ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి మాట్లాడుతూ.. తనను నమ్మి గెలిపించిన తాండూరు ప్రజలకు రుణపడి ఉన్నానని, వారికి సేవ చేసుకుంటానని అన్నారు. ఎన్నికల తర్వాత తాండూరు అభివృద్ధి పై దృష్టి సారిస్తానని అన్నారు. జూన్ 4 తర్వాత ఇందిరమ్మ ఇళ్లు ఇస్తామని, రేషన్ కార్డు, కొత్త పెన్షన్లు కూడా మంజూరు చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు జెన్నె నాగప్ప, నాయకులు ధారాసింగ్, ఉత్తంచంద్ పాల్గొన్నారు.





# హరీశ్ రావు గన్ పార్క్ ను మలినం చేశాడు

## క్లీన్ చేసిన బల్మూరి వెంకట్

**విశాలభారతి,హైదరాబాద్ :**

లోక్సభ ఎన్నికల వేళ రాష్ట్ర రాజకీయం మండు వేసవిని మించి భగ్గుమంటోంది. రైతు రుణమాఫీపై కాంగ్రెస్, బీఆర్ఎస్ మధ్య సవాళ్లుప్రతిసవాళ్లు మంటలు రేపుతున్నాయి. పంద్రాగస్టులోగా రుణమాఫీ చేస్తామన్న సీఎం రేవంత్ రెడ్డి ప్రకటనపై బీఆర్ఎస్ సీనియర్ నేత, మాజీ మంత్రి హరీశ్రావు చేసిన సవాల్ మాటల యుద్ధానికి దారి తీసింది. ఆగస్టు 15లోగా రుణమాఫీ చేస్తే తాను రాజీనామాకు సిద్ధమని, చేయకపోతే రేవంత్ రెడ్డి సీఎం పదవికి రాజీనామా చేస్తారా అంటూ ఇవాళ హరీశ్ రావు గన్పార్క్ అమరవీరుల స్తూపం వద్దకు వెళ్లి మరోసారి ఛాలెంజ్ చేశారు. హరీశ్రావు అమరవీరుల స్తూపం వద్దకు వచ్చి మలినం చేశారని, పసుపు నీళ్లతో ఆ మలినాన్ని శుద్ధి చేసినట్లు ఎమ్మెల్సీ, ఎన్ఎస్యూఐ రాష్ట్ర అధ్యక్షుడు బల్మూరి వెంకట్ తెలిపారు. ఆగస్టు 15లోగా రెండు లక్షల రూపాయల రుణమాఫీ చేస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాటిచ్చారని గుర్తు చేశారు. ఆ మాటలను అమలు చేస్తే బీఆర్ఎస్ పార్టీని రద్దు చేస్తారా అని ప్రశ్నించారు.హరీశ్రావు తన రాజీనామాతో కొత్త డ్రామాకు తెర తీశారని మండిపడ్డారు. రూ.2 లక్షల రుణమాఫీకి తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని అన్నారు. హరీశ్రావు రాజీనామా విషయంలో తాను బాధ్యత తీసుకొని రాజీనామా ఆమోదించేలా చేస్తానని వెంకట్ స్పష్టం చేశారు.

# రుమటాయిడ్ ఆర్థరైటిస్ కీళ్ళ వాతంలో అత్యంత అధికంగా కనిపించే వ్యాధి

**విశాలభారతి, ఆరోగ్యం:**

ఏప్రిల్ నెల రుమటాయిడ్ ఆర్థరైటిస్ (Rheumatoid arthritis) అవగాహన మాసం. కీళ్ళ వాతంలో అత్యంత అధికంగా కనిపించే వ్యాధి రుమటాయిడ్ ఆర్థరైటిస్.



కీళ్ళ వద్ద నొప్పి అనేది చాలా సాధారణంగా కనిపించే సమస్య. అయితే ఆ నొప్పి కీళ్ళ నుండి వస్తుందా లేక కీళ్ళ చుట్టుపక్కల నుండి వస్తుందా (periarticular) అనేది ముందుగా తెలుసుకోవాలి. కీళ్ళ నుండి వచ్చే నొప్పి, ఎక్కడో లోపలి నుండి ఉన్నట్టు అనిపిస్తుంది. దాన్ని ఒక్క చోట చూపించడం కష్టం. ఆ నొప్పి వల్ల కీలులో ప్రతి కదలికా నొప్పిగా ఉంటుంది. ఆ నొప్పి కీలు నుండి కాకుండా పరిసర ప్రాంతాల నుండి వస్తున్నది అయితే, ఆ కీలులో ఒక వైపు కదలిక మాత్రమే ఎక్కువ నొప్పిగా ఉంటుంది.

కీలు నుండి వస్తుంది అని తెలుసుకున్నాక, ఆ నొప్పి, కీళ్ళ వాతం (inflammatory Arthritis) వల్ల వస్తుందో లేక కీళ్ళ అరుగుదల (degeneration) వల్లనా అని తెలుసుకోవాలి. సాధారణంగా, ఎక్కువగా అరుగుదల (osteoarthritis) వల్ల వచ్చే నొప్పులే కనిపిస్తాయి. అవి కొద్ది కొద్దిగా, సంవత్సరాల తరబడి పెరుగుతూ ఉంటాయి. ఆ నొప్పి పనితో ఎక్కువ అవుతుంది. విశ్రాంతిలో తగ్గుతుంది. కొన్ని సందర్భాలలో కొద్దిగా వాపు ఉంటుంది.

కీళ్ళ వాతంలో, నొప్పితో పాటు, వాపు, పొద్దున పూట కనీసం అర గంటకు పైన ఎక్కువ పట్టేసినట్టు ఉండడం, విశ్రాంతి తరవాత నొప్పి ఎక్కువ అవ్వడం, పనితో నొప్పి కొద్దిగా తగ్గడం వంటి లక్షణాలు ఉంటాయి. అలాంటి నొప్పిని కీళ్ళ వాతంగా గుర్తించాలి. ఈ నొప్పి కొద్ది సమయంలోనే తీవ్రంగా కలుగుతుంది.

రుమటాయిడ్ ఆర్థరైటిస్ అనేది అత్యధికంగా నమోదు అయ్యే కీళ్ళ వాత సమస్య. అది ప్రతి పది వేల మందిలో అయిదు నుండి పది మందికి కలిగే సమస్య. ఇది 30% వరకు జన్యు పరంగా సంక్రమిస్తుంది. ధూమపానం వల్ల ఈ వ్యాధి కలిగే అవకాశం అధికంగా అవుతుంది. రుమటాయిడ్ ఆర్థరైటిస్ పురుషుల కన్నా, మహిళల్లో మూడు రెట్లు అధికంగా నమోదు అవుతుంది. సాధారణంగా ముప్పై నుండి అరవై ఏళ్ల మహిళలు ఈ వ్యాధితో ఎక్కువగా నమోదు అవుతారు.

వ్యాధి లక్షణాలు ఈ వ్యాధిలో, కుడి, ఎడమ, రెండు పక్కలా, ముఖ్యంగా చేతి చిన్న కీళ్ళల్లో, మరియు ఇతర పెద్ద కీళ్లలో నొప్పి, వాపు, అధికంగా ఉంటుంది. పది కీళ్లలో వచ్చే నొప్పి, ఎక్కువ వరకు రుమటాయిడ్ ఆర్థరైటిస్ అయ్యే అవకాశం ఎక్కువ. ఉదయం దాదాపు గంట సేపు ఎక్కువ పట్టేయడం, విశ్రాంతిలో నొప్పి అధికంగా అవ్వడం, పనితో కొద్దిగా ఉపశమనం కలగడం దీని ముఖ్య లక్షణాలు. ఈ నొప్పులు దీర్ఘకాలికంగా, కనీసం ఆరు వారాలు దాటి ఉంటే, దాన్ని రుమటాయిడ్ ఆర్థరైటిస్ గా నిర్ధారించవచ్చును.

ఇది వ్యాధి లక్షణాలతో నిర్ధారించే సమస్య. రక్త పరీక్షలు కొంత వరకు మాత్రమే ఉపయోగ పడతాయి. దీని కోసం చేసే పరీక్షలు, చేసే విధానం అనేది కూడా చాలా కీలకం. రుమటాయిడ్ ఫ్యాక్టర్ నెగటివ్ అని పరీక్ష ఫలితం ఉన్నంత మాత్రాన, కీళ్ళ వాతం లేనట్టు కాదు. రుమటాయిడ్ ఫ్యాక్టర్ అనేది చాలా వరకు జబ్బు నిర్ధారణ పరీక్ష . అయితే అది ఎలిసా, ఇమ్యూనో టర్బిడోమెట్రీ, ఇమ్యూనో నిఫ్లోమెట్రి వంటి విధానాలతో చేసినప్పుడే నిర్ధారణగా తీసుకోవాలి. శరీరంలో ఏమైనా వాతం, ఇన్ఫెక్షన్ ఉన్నట్టు తెలిపే, ESR, CRP పరీక్షలు ఈ వ్యాధి లో అధికం అవుతాయి.

సరయిన చికిత్స తీసుకోకుండా, నొప్పి మాత్రలు వాడడం వల్ల, కొన్ని రోజులు తాత్కాలిక ఉపశమనం కలగవచ్చు, కానీ, జబ్బు అదుపులోకి రాదు. స్టెరాయిడ్ మాత్రలు వాడటం వల్ల, నొప్పి, వాపు బాగా తగ్గుతుంది కానీ, వాటి వల్ల కూడా 'అసలు జబ్బు' అదుపు అవ్వదు. పైగా, దీర్ఘకాలికంగా అవి వాడడం వల్ల, శరీరం పైన ఇతర దుష్ప్రభావాలు కలుగ వచ్చును.

ఎక్కువ కాలం సరయిన మందులు వాడకపోవడం వల్ల, రుమటాయిడ్ ఆర్థరైటిస్ వ్యాధి గ్రస్తులకు చేతులు, కాళ్ళు వంకర పోవడం, కీళ్లు శాశ్వతంగా కదలికలు లేకుండా బిగుసుకుపోవడం, వంటి కీళ్ళ సమస్యలు తలెత్తుతాయి.

ఈ వ్యాధి వల్ల, కొన్ని సంవత్సరాల తరవాత కీళ్ళల్లోనే కాక, ఇతర అవయవాలలో కూడా సమస్యలు కలుగవచ్చు. కళ్ళు పొడి బారి పోవడం, మంటలు, ఎర్రగా అవ్వడం వంటి కంటి లక్షణాలు కనిపిస్తాయి. కొందరిలో ILD అనే ఊపిరి తిత్తుల సమస్యలు కలగవచ్చు . దాని వల్ల దగ్గు, ఆయాసం వంటి లక్షణాలు కలుగుతాయి. కొందరిలో, ఈ వ్యాధితో పాటు ఇతర స్వయం ప్రతిరక్షక వ్యాధులు (autoimmune diseases) కూడా ఉండే అవకాశం ఉంది.

ఈ వ్యాధికి అనేక రకాల అధునాతన చికిత్సలు కలవు. రుమటాలజీ వైద్యుల సలహాలను పాటిస్తూ, పరీక్షలు చేసుకుంటూ, మందులు వాడుకుంటే, సాధారణమైన జీవనం గడపడం సాధ్యపడుతుంది. ఏ కారణం వల్ల అయినా చికిత్స మానేస్తే, జబ్బు మళ్ళీ అధికం అవుతుంది. మందులు పెంచే అవసరం కలుగుతుంది. మందులతో పాటు, ప్రతి రోజూ వ్యాయామం చేయడం, శరీర బరువును అదుపులో పెట్టుకోవడం, సరయిన నిద్ర కలిగి, ఒత్తిడిని తగ్గించుకోవడం, సాధారణ జీవనాన్ని గడపడానికి సహాయపడతాయి.




డా. ప్రతిభా లక్ష్మి
అసోసియేట్ ఆఫ్ జనరల్ మెడిసిన్
గాంధీ మెడికల్ కాలేజ్


### అఖిలేష్‌కు రూ.54 లక్షలు

# బాకీపడిన డింపుల్ యాదవ్

**విశాలభారతి, నేషనల్ బ్యూరో:**

ఉత్తరప్రదేశ్‌లోని కన్నౌజ్ లోక్‌సభకు పోటీ చేస్తున్న సమాజ్‌వాదీ పార్టీ చీఫ్ అఖిలేష్ యాదవ్ ఎన్నికల అఫిడవిట్‌లో తన ఆస్తుల వివరాలను ప్రకటించారు. ఆ ప్రకారం అఖిలేష్ రూ.26.34 కోట్లు విలువ చేసే ఆస్తులు కలిగి ఉన్నారు. ఆయన భార్య, మెయిన్‌పురి నియోజకవర్గం పార్టీ అభ్యర్థి డింపుల్ యాదవ్ కు రూ.15 కోట్లు ఆస్తులు ఉన్నాయి. మొత్తంగా ఈ దంపతుల ఆస్తి విలువ రూ.41 కోట్లుగా ఉంది. ఆసక్తికరంగా డింపుల్ యాదవ్ తన భర్య నుంచి రూ.54.26 లక్షలు అప్పుగా తీసుకున్నారు. అఖిలేష్ యాదవ్ తనకు రూ.9.12 కోట్ల స్థిరాస్తులు, రూ.17.22 కోట్ల చరాస్తులు ఉన్నట్టు అఫిడవిట్‌లో ప్రకటించారు. ఆయన భార్య డింపుల్‌కు రూ.5.1 కోట్ల స్థిరాస్తి ఉండగా, రూ.10.44 కోట్ల చరాస్తి ఉంది. నగదు రూపంలో తనవద్ద రూ.25.61 లక్షలు, బ్యాంకుల్లో రూ.5.41 కోట్ల ఉన్నట్టు అఖిలేష్ ప్రకటించారు. గత ఐదేళ్లుగా తన సగటు వార్షిక ఆదాయం రూ.65 లక్షలుగా తెలిపారు.





# హరీష్ రావు అడ్డాలో నీలం మధు గెలుపు ఖాయం

## అత్యుత్సాహంతో హరీష్ రావు రాజీనామా డ్రామా

## సిద్దిపేట ప్రచార సభలో మంత్రి కొండా సురేఖ

**పటాన్ చెరు(సిద్దిపేట), విశాలభారతి :**

మాజీ మంత్రి హరీష్ రావు అడ్డాలో మెదక్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నీలం మధు ముదిరాజ్ గెలుపు ఖాయమని రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి, మెదక్ పార్లమెంట్ ఇంచార్జీ కొండా సురేఖ అన్నారు. పార్లమెంట్ ఎన్నికల తర్వాత సిద్దిపేటలో బిఆర్ఎస్ పార్టీ మయం కాబోతుందని పేర్కొన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా శుక్రవారం రాత్రి నిర్వహించిన ప్రచార సభలో మంత్రి సురేఖ మాట్లాడుతూ.. బీఆర్ఎస్ అధికారం ఉన్న నియోజకవర్గాలలో కాంగ్రెస్ నాయకులపై తప్పుడు కేసులు పెట్టి ఆ పార్టీలో చేర్చుకున్నారన్నారు. ప్రజల సొమ్ము తిని రాష్ట్రాన్ని అప్పులపాలు చేసి పోయారని విమర్శించారు. దేవుడు పేరుతో ప్రధాని మోడీ రాజకీయం చేసి కోట్లు దండుకునే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. ఇక్కడికి ప్రచారానికి వచ్చిన అమిత్ షా ముస్లిం రిజర్వేషన్లు రద్దు చేస్తామనడం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించారు. 2 లక్షల రుణమాఫీ ఆగస్టులో అమలు చేస్తాం అని చెప్పాం, కానీ హరీష్ రావు అత్యుత్సాహంతో ఇవ్వాళ రాజీనామా చేస్తా అని చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి అయ్యాక రాష్ట్రంలో చాలా మార్పు వచ్చిందని పేర్కొన్నారు. ప్రజాపాలనలో సంక్షేమ పథకాలు విజయవంతంగా అమలవుతున్నాయని పేర్కొన్నారు. మెదక్ ఎంపీ అభ్యర్థి నీలం మధును భారీ మెదటితో గెలిపించాలని కోరారు.



### హరీష్ రావును ఇంటికి పంపే దాకా నిద్రపోను..

#### మైనంపల్లి హనుమంతరావు

మాజీ మంత్రి హరీష్ రావును తన సొంతూరైన తోటపల్లికి పంపించే వరకు నిద్రపోనని మల్కాజ్గిరి మాజీ శాసనసభ్యులు మైనంపల్లి హనుమంతరావు అన్నారు. సిద్దిపేట కాంగ్రెస్ ప్రచార సభలో ఆయన మాట్లాడుతూ.. కొంతమంది యుట్యూబ్ ఛానల్ వాళ్ళు పార్టీకి వ్యతిరేకంగా వార్తలు పెడుతున్నారని, వాళ్ళ సంగతి ఎన్నికల తరువాత చూస్తానని అన్నారు. హరీష్ రావు రాజీనామా డ్రామా అమరవీరుల స్థూపానికి మచ్చ తెచ్చినదని విమర్శించారు.

### కాంగ్రెస్ పాలనలోనే సమన్యాయం

#### ఎంపీ అభ్యర్థి నీలం మధు ముదిరాజ్

కాంగ్రెస్ పార్టీ హాయంలోనే ప్రజలందరికీ సమన్యాయం జరిగిందని ఎంపీ అభ్యర్థి నీలం మధు ముదిరాజ్ అన్నారు. సిద్దిపేట ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆయన మాట్లాడుతూ.. కేవలం కాంగ్రెస్ పార్టీ ద్వారానే మేలు జరుగుతుందన్నారు. ఎంపీగా గెలిపిస్తే ఈ ప్రాంతా అభివృద్ధికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. సిద్దిపేట జిల్లా అధ్యక్షులు తూముకుంట నర్సిరెడ్డి, ఇన్చార్జి పూజల హరికృష్ణ, దుబ్బాక ఇన్చార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి, ఎలక్షన్ రెడ్డి, ఆకాంక్ష, మక్సుద్ చిట్టి దేవేందర్ రెడ్డి, తాడూరి శ్రీధర్, మహేందర్, శ్రీనివాస్, యాదగిరి, లక్ష్మి, భవాని రెడ్డి, ఇమామ్, సతీష్ గౌడ్, నరసింహారెడ్డి, శివప్ప, చక్రధర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# టెట్ షెడ్యూల్ మొత్తం మార్చాలా?

- పోలింగ్ తేదీల్లో మారిస్తే సరిపోతుందా?
- కసరత్తు చేస్తున్న విద్యాశాఖ
- రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి సమస్య
- గ్రాడ్యుయేట్స్ ఎమ్మెల్సీ పోలింగే కారణం

**విశాలభారతి,స్టేట్ బ్యూరో :**

టీచర్స్ ఎలిజిబులిటీ టెస్ట్(టెట్), పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ రెండూ క్లాష్ అవ్వడంతో టెట్ పరీక్షల నిర్వహణలో మార్పులు, చేర్పులు చేయాలని విద్యాశాఖ భావిస్తోంది. ఈనేపథ్యంలో ఎదుర్కొంటున్న సమస్యలపై రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి విద్యాశాఖ అధికారులు తీసుకెళ్లినట్లు తెలుస్తోంది. వాస్తవానికి టెట్ పరీక్షలు మే 20వ తేదీ నుంచి జూన్ 3వ తేదీ వరకు నిర్వహిస్తామని అధికారులు గతంలోనే షెడ్యూల్ రిలీజ్ చేశారు. కానీ వరంగల్‌నల్లగొండఖమ్మం పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నికకు షెడ్యూల్ ఇవ్వడంతో సమస్య మొదలైంది. మే 27న పోలింగ్ జరగనుంది. కాగా ఈ ఎన్నికలకు సిబ్బంది ముందురోజే విధులకు వెళ్లాల్సి ఉంటుంది. దీంతో ఆ రెండు రోజులు మాత్రమే సెలవు ఇస్తే సరిపోతుందా? లేక పూర్తిగా షెడ్యూల్ నే మార్చాలా? అనే సందిగ్ధంలో విద్యాశాఖ పడింది. ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి సమస్యను తీసుకెళ్లగా సాధ్యాసాధ్యాలపై చర్చలు జరుపుతున్నట్లు సమాచారం. అటు విద్యాశాఖ నుంచి ఇటు ప్రభుత్వం నుంచి ఎలాంటి స్పష్టత రాకపోవడంతో అభ్యర్థులు సైతం అయోమయంలో ఉన్నారు.

విశాల భారతి
తెలుగు దిన పత్రిక

GENERAL NEWS

vishalabharathi Telugu Daily

www.vishalabharati.com
epaper:vishalabharati.com

జనరల్ న్యూస్

4

శనివారం,
27.04. 2023
హైదరాబాద్



## ఆలయ నిర్మాణానికి ఎంజెఆర్ రూ.1,16,116 విరాళం

**కల్వకుర్తి, విశాల భారతి** ఆంజనేయస్వామి, శివాలయం నిర్మాణానికి బిజెపి రాష్ట్ర నాయకులు, నాగర్ కర్నూల్ జిల్లా కబాడీ, కరాటే అసోసియేషన్ అధ్యక్షులు ముచ్చర్ల జనార్దన్ రెడ్డి భారీ విరాళం అందజేశారు. కల్వకుర్తి రెవెన్యూ డివిజన్ పరిధిలోని ఊరుకొండ మండలం ఇప్పపాడు గ్రామంలో ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న ఆంజనేయ స్వామి, శివాలయం నిర్మాణానికి శుక్రవారం ఆయన రూ. 1,16,116 లు అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ దైవ కార్యక్రమాలకు ప్రతి ఒక్కరూ తమ వంతు సహాయ సహకారాలు అందించాలని కోరారు. గ్రామ పెద్దలు సుందర్ రెడ్డి, రామ్ రెడ్డి, బాలస్వామి గుప్తా, బుచ్చయ్య తదితరులు ముచ్చర్ల జనార్దన్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. లక్ష్మారెడ్డి, శివరాంరెడ్డి, అశోక్ రెడ్డి, వెంకటేష్, వెంకటయ్య తదితరులు ఉన్నారు.





## డీసీఎం బోల్తా పడి ఇద్దరు మృతి.. 15 మందికి గాయాలు

**బాల్కొండ, విశాలభారతి:** డీసీఎం బోల్తా పడి ఇద్దరు మృతి చెందిన ఘటన నిజామాబాద్ శివారులో చోటు చేసుకుంది. బాల్కొండ నియోజకవర్గం కమ్మర్ పల్లి మండలానికి చెందిన ఓ కుటుంబంలోని 36 మంది డీసీఎం వాహనంలో వర్ని మండలం బడాపాహడ్ దర్గాకు వెళ్తుండగా నిజామాబాద్ రూరల్ మండలం కొత్త పేట్ క్రాస్ రోడ్డు వద్ద ఈ ప్రమాదం చోటుచేసుకుంది. ప్రమాదంలో ఇద్దరు అక్కడికక్కడే మృతిచెందగా 15 మంది తీవ్ర గాయాలతో బయటపడ్డారు. గాయపడ్డ వారిని స్థానికులు చికిత్స కోసం నిజామాబాద్ ప్రభుత్వ, ప్రైవేట్ హాస్పిటల్ కి తరలించారు.

**పరామర్శించిన వేముల ప్రశాంత్ రెడ్డి:**
రోడ్డు ప్రమాదంపై మాజీ మంత్రి, బాల్కొండ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ప్రమాదానికి గురై హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న వారిని ఆయన పరామర్శించి బాధితులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని వైద్యులకు సూచించారు. చనిపోయిన వారికి తొందరగా పోస్టుమార్టం చేయాలని సంబంధిత పోలీస్ అధికారులకు ఫోన్ లో తెలిపారు. చికిత్స పొందుతున్న బాధితులకు ధైర్యం చెప్పారు.ప్రభుత్వం స్పందించి మృతిచెందిన వారికి ఆర్థిక సహాయం అందించాలని, క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలని ఎమ్మెల్యే వేముల కోరారు.



## బైపీసీలో ఎడ్ల సృజన స్టేట్ ఫోర్త్ ర్యాంక్

**ధర్పల్లి విశాల భారతి :** ధర్పల్లి మండల కేంద్రంలో గల ఆదర్శ పాఠశాలలో చదువుతున్న విద్యార్థిని ఎడ్ల సృజన ఇంటర్ బైపిసి ఫస్ట్ ఇయర్ లో 440/435 మార్కులు సాధించి తెలంగాణ రాష్ట్రంలో నాల్గవ ర్యాంక్ సాధించిన ఆమెను ధర్పల్లి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఆర్మూర్ చిన్న బాల్ రాజ్ శాలువా కప్పి ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో చిలిమేల శ్రీనివాస్, రాకేష్, పోతరాజు, జాశ్వ తదితరులు పాల్గొన్నారు.



## రాష్ట్ర స్థాయి ఒలింపియాడ్ లో రాణించడం అభినందనీయం

- **ధర్పల్లి సర్కిల్ ఇన్స్పెక్టర్ బి.బిక్షపతి**

**సిరికొండ, విశాల భారతి** విద్యార్థులు పాఠశాల స్థాయిలో పోటీ పరీక్షలలో పాల్గొని ప్రతిభను, సామర్థ్యాలను మెరుగు పరుచుకోవాలని, గ్రామీణ ప్రాంతంలో చదువుతూ రాష్ట్ర స్థాయి ఒలింపియాడ్ లో రాణించడం అభినందనీయమని ధర్పల్లి సర్కిల్ ఇన్స్పెక్టర్ బి. బిక్షపతి అన్నారు. ఈ అభ్యాస్ అకాడమీ, ట్రస్మా ఆధ్వర్యంలో నిర్వహించిన సైంటిఫిక్ అప్టిట్యూడ్ టెస్ట్ (సాట్ ) 2023 ఒలింపియాడ్ లో రాష్ట్ర స్థాయి టాపర్లుగా నిలిచిన సత్యశోధక్ పాఠశాల విద్యార్థులను శుక్రవారం తన కార్యాలయంలో అభినందించారు. పాఠశాలకు చెందిన జి.దీక్షిత్, సి.హెచ్. కృతిక, జి. అద్వైత్ రెడ్డి, యం. విష్ణు, సి. హెచ్. రిషిత్ లకు సి.ఐ ప్రత్యేక జ్ఞాపికలను అందించారు. ఈ సందర్భంగా సర్కిల్ ఇన్స్పెక్టర్ బి. బిక్షపతి మాట్లాడుతూ.. ఒలింపియాడ్ లాంటి పోటీ పరీక్షలు విద్యార్థుల సంపూర్ణ వికాసానికి దోహదపడతాయని, విషయ పరిజ్ఞానంతో పాటు జనరల్ నాలెడ్జి,సామాజిక, సాంకేతిక అవగాహనతోనే రాణించుట సాధ్యమని, నేటి పోటీ ప్రపంచంలో చదువు, సాంకేతిక నైపుణ్యత విద్యార్థుల విజయాలకు సోపానాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ ఆర్. నర్సయ్య, గంగారెడ్డి ఉపాధ్యాయ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ నుండి బిజెపిలో చేరిక



**బాల్కొండ, విశాలభారతి:** బాల్కొండ నియోజకవర్గం భీమ్‌గల్ మండలం ముచ్కూర్ గ్రామానికి చెందిన అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ మాజీ విద్యార్థి నేత,జిల్లా నాయకుడు జక్కుల కార్తీక్ బిజెపి రాష్ట్ర కార్యదర్శి పల్లె గంగా రెడ్డి,నిజామాబాద్ కార్పొరేటర్ ఎర్రం సుధీర్ సమక్షంలో బీఆర్ఎస్ పార్టీ నుండి బిజెపి పార్టీలో చేరారు. ఆయనకు బిజెపి రాష్ట్ర కార్యదర్శి పల్లె గంగారెడ్డి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. పార్లమెంట్ ఎన్నికల్లో నిజామాబాద్ పార్లమెంట్ ఎంపీ అభ్యర్థి ధర్మపురి అర్వింద్ గెలుపే లక్ష్యంగా పనిచేయాలని పల్లె గంగారెడ్డి సూచించారు. గతంలో కార్తిక్ బిజెపి పార్టీలోనే క్రియాశీల పాత్ర పోషించారు.

## ఎన్నికల నిర్వహణలో ఖర్చులపై అప్డేట్ ఇవ్వాలి



**వనపర్తి విశాల భారతి:** పార్లమెంట్ ఎన్నికలలో అభ్యర్థుల ఖర్చుల పై డేగ కన్ను పెట్టీ ఉంచాలని నాగర్ కర్నూల్ పార్లమెంట్ నియోజకవర్గ వ్యయ పరిశీలకులు సౌరభ్ ఆదేశించారు. వనపర్తి జిల్లా ఐ.డి. ఒ.సి లో ఏర్పాటు చేసిన సమీకృత కంట్రోల్ రూమ్, వ్యయ మదింపు అధికారి ఛాంబర్, మీడియా సర్టిఫికేషన్ అండ్ మానటరింగ్ కమిటీ కేంద్రాన్ని జిల్లా ఎన్నికల అధికారి తేజస్ నంద లాల్ పవార్ తో కలిసి పరిశీలించారు. సి. విజిల్ యాప్ ద్వారా వచ్చివ ఫిర్యాదులు, 1950 ద్వారా వచ్చిన ఫిర్యాదులు వాటిని పరిష్కరించిన నివేదికలు పరిశీలించారు. జిల్లాలో పనిచేస్తున్న ఎఫ్.ఎస్ టి, ఎస్.ఎస్.టి బృందాల పనితీరు, ఇప్పటి వరకు జప్తు చేసిన వివరాలు , వీడియో పరిశీలకుల నివేదికను పరిశీలించారు. అభ్యర్థులు, పార్టీ తరపున ప్రచార నిమిత్తం సభలు, సమావేశాలు, ర్యాలిలలో ఉపయోగించిన వస్తువులు వాటి ఖర్చు వివరాలను పరిశీలించారు. మీడియా ద్వారా చేస్తున్న ప్రచారం, పెయిడ్ న్యూస్, సోషల్ మీడియా ద్వారా చేస్తున్న ప్రచారం వాటి ఖర్చు వివరాలను అడిగి తెలుసులుకున్నారు. జిల్లా ఎన్నికల అధికారి తేజస్ నంద లాల్ పవార్ మాట్లాడుతూ.. వనపర్తి జిల్లాలో ఆయా అభ్యర్థులు, పార్టీలు, స్టార్ క్యాంపేనర్ల ద్వారా చేస్తున్న ప్రచారం పై పూర్తి స్థాయిలో నిఘా పెట్టడం జరిగిందన్నారు. వారు వాడుతున్న వాహనాలు, ఇతర ప్రచార సామాగ్రి నీ వీడియో తీయించి ప్రచారానికి సంబంధించిన ప్రతి ఖర్చును ఎన్నికల వ్యయంగా నమోదు చేయడం జరుగుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ సంచిత్ గంగ్వార్, ఎ. ఒ భాను ప్రకాష్ , సి. సెక్షన్ తహశీల్దార్ కిషన్ నాయక్, తదితరులు ఎన్నికల వ్యయ పరిశీలకుల వెంట ఉన్నారు.



## మంత్రి పొన్నంని విమర్శించే స్థాయి నీది కాదు

- **కాంగ్రెస్ మండల అధ్యక్షురాలు చిదురాల స్వరూప**

**భీమదేవరపల్లి విశాల భారతి** బిజెపి మండల అధ్యక్షుడు పృథ్వీ రాజ్.. మంత్రి పొన్నం ప్రభాకర్ స్థాయిని మరిచి మాట్లాడడం పద్ధతి కాదని కాంగ్రెస్ మండల అధ్యక్షురాలు చిదురాల స్వరూప మండిపడ్డారు. శుక్రవారం మండలంలోని ముల్కనూరులో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ విద్యార్థి దశ నుండి రాజకీయంలో అంచలు అంచెలుగా ఎదిగి ఎన్ ఎస్ యు ఐ అధ్యక్షుడుగా మార్క్ఫెడ్ చైర్మన్ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ కరీంనగర్ ఎంపీ ఫోరమ్ అధ్యక్షుడిగా తెలంగాణ రాష్ట్ర సాధనలో పెప్పర్ స్ప్రే దాడికి గురై ప్రాణాలకు సైతం తెగించి తెలంగాణ సాధనలో కీలక పాత్ర పోషించిన పొన్నం ప్రభాకర్ గౌడ్ స్థాయిని మరిచి మాట్లాడితే నాలుక చీరేస్తామని హెచ్చరించారు. బండి సంజయ్,పొన్నం ప్రభాకర్ ఎంపీగా ఉన్నప్పుడు ఎవరి హయాంలో అభివృద్ధి జరిగిందో కరీంనగర్ నడి ఒడ్డున చర్చకు రావాలని ఆమె సవాల్ చేశారు.



## రెండవ విడత ర్యాండ మైజేషన్ ప్రక్రియ పూర్తి

- **రిటర్నింగ్ అధికారి పి.ఉదయ్ కుమార్**

**వనపర్తి విశాల భారతి::** నాగర్ కర్నూల్ పార్లమెంటు నియోజకవర్గ ఎన్నికల నిర్వహణ ఏర్పాట్లలో భాగంగా శుక్రవారం పోలింగ్ సిబ్బంది రెండవ విడత ర్యాండ మైజేషన్ ప్రక్రియను ఎన్నికల సాధారణ పరిశీలకులు రుచేశ్ జైవన్షి, సమక్షంలో నాగర్ కర్నూల్ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని ఏడు అసెంబ్లీ నియోజకవర్గాల వారీగా ర్యాండ మైజేషన్ ప్రక్రియ పూర్తి చేశారు. నాగర్ కర్నూల్ సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని ఎన్.ఐ.సి హాల్ లో ఎన్నికల సంఘం నిబంధనలను అనుసరిస్తూ ర్యాండమైజేషన్ ప్రక్రియ నిర్వహించారు. రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ పి ఉదయ్ కుమార్, మాట్లాడుతూ.. నాగర్ కర్నూల్ పార్లమెంటు నియోజకవర్గం ఎన్నికల ప్రక్రియలో రెండో విడత ర్యాండ మైజేషన్ ప్రక్రియ చేపట్టినట్లు ఇందులో భాగంగా వనపర్తి జిల్లాకు సంబంధించి 556 పోలింగ్ కేంద్రాలకు గాను 667 ప్రిసైడింగ్ ఆఫీసర్లు, 667 అసిస్టెంట్ ప్రిసైడింగ్ ఆఫీసర్లు ,ఓ పి ఓ, 1334 మందికి ఎన్నికల విధులు కేటాయించినట్లు కలెక్టర్ తెలిపారు.. పార్లమెంటు సెగ్మెంట్ పరిధిలోని ఆయా అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలో గల పోలింగ్ కేంద్రాలలో ఎన్నికల విధులు నిర్వర్తించే ప్రిసైడింగ్, సహాయ ప్రిసైడింగ్ అధికారులను, ఓ.పీ. ఓలను ర్యాండమైజేషన్ ద్వారా కేటాయించారు. ఈ ర్యాండ మైజేషన్ ప్రక్రియ కార్యక్రమాని జనరల్ అబ్జర్వర్ రుచేశ్ జైవన్షి నిశితంగా పరిశీలించారు. జిల్లా అదనపు కలెక్టర్ కుమార్ దీపక్, వనపర్తి జిల్లా అదనపు కలెక్టర్ నగేష్, నోడల్ అధికారి మ్యాన్ పవర్ సురేష్, ఎన్నికల అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## రాజేంద్రరావును భారీ మెజారిటీతో గెలిపించండి

- **మంత్రి పొన్నం ప్రభాకర్**

**సైదాపూర్, విశాల భారతి:** మండలంలో ఎన్నికల ప్రచారంలో చేతి గుర్తుకు ఓటు వేసి రాజేంద్రరావును భారీ మెజారిటీతో గెలిపించాలని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాహుల్ గాంధీ ప్రధాని కావాలంటే రాజేందర్ రావునీ గెలిపించండని ఆయన కోరారు. స్వతంత్రం వచ్చి ఇన్ని సంవత్సరాల కాలంలో కాంగ్రెస్ పార్టీ హిందువులకు ఎప్పుడైనా అన్యాయం చేసిందా అని ఆయన ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తె అదానీ అంబాణీలకు ఇచ్చిన ఆస్తులు గుంజుకొని పేదలకు పంచే బాధ్యత కాంగ్రెస్ ప్రభుత్వంది అని మంత్రి పొన్నం ప్రభాకర్ వ్యాఖ్యానించారు. ఆగస్టు 15 లోపు రైతులకు 2 లక్షల రుణమాఫీ చేస్తామని,వచ్చే వానాకాలం పంట లోపు వరికి బోనస్ ఇస్తామన్నారు. బీఆర్ఎస్ పిల్లి శాపనార్థాలు పెడుతుందని,మా మేనిఫెస్టోలో చెప్పిన విధంగా సంవత్సరానికి 12 వేలు ఎన్నికల్లో చెప్పిన విధంగా ఆటో కార్మికులకు ఇస్తామన్నారు.మీ ఆశీర్వాదం తో ఎమ్మెల్యే అయ్యాను, మంత్రి అయ్యానని అన్నారు. ఈ కార్యక్రమంలో అభ్యర్థి రాజేందర్రావు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు దొంత సుధాకర్ జిల్లా నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## సింజెంటా ఎన్ కే 7884తో అధిక దిగుబడులు

- **మర్రివానిపల్లిలో మొక్కజొన్న క్షేత్రప్రదర్శన**

**ఇల్లందకుంట, విశాల భారతి:** సింజెంటా NK 7884తో తక్కువ పెట్టుబడితో అధిక దిగుబడులు సాధించవచ్చని టెర్రిటరీ మేనేజర్ పోతావేణి సతీష్ తెలిపారు. శుక్రవారం కరీంనగర్ జిల్లా ఇల్లందకుంట మండలం మర్రివానిపల్లిలో కలాల గణపతి రెడ్డి అనే యువ రైతు తన వ్యవసాయ భూమిలో వేసిన సింజెంటా NK 7884మొక్కజొన్న పంటలో క్షేత్ర ప్రదర్శనను పెద్ద ఎత్తున నిర్వహించారు. సింజెంటా NK 7884మొక్కజొన్న రకం సమానమైన కంకులు, అధిక బరువైన గింజలతో అధిక దిగుబడి, ఎటువంటి తెగులు లేకుండా రోగనిరోధక శక్తిని కలిగి ఉంటుందన్నారు. అదేవిధంగా పురుగుతాకిడి లేకుండా ఎకరానికి 48క్వింటాళ్ల అధిక దిగుబడి వస్తోందని టెర్రిటరీ మేనేజర్ మేనేజర్ సతీష్ అన్నారు. ఈ కార్యక్రమంలో డిస్ట్రిబ్యూటర్ జయవీర సత్యనారాయణ, డీలర్ తిరుమల సీడ్స్ రామకృష్ణ, రైతులు ఏనుగు అభిలాష్ రెడ్డి నర తిరుపతి రెడ్డి, పెద్ద ఎత్తున రైతులు పాల్గొన్నారు.



## గణిత శాస్త్రంలో ప్రసిద్ధుడు శ్రీనివాస రామానుజన్

**వనపర్తి విశాల భారతి:** జిల్లా కేంద్రంలోని స్థానిక పాలిటెక్నిక్ కళాశాలలో గణితశాస్త్ర వేత్త రామానుజన్ 104వ వర్ధంతిని టీజేఏసీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ప్రజావాగ్గేయకారుడు రాజారాం ప్రకాష్ మాట్లాడుతూ.. శ్రీనివాస రామానుజన్ అయ్యంగార్ భారతీయ గణిత మేధావి ఇరవైయవ శతాబ్దపు గణితశాస్త్రంలో ప్రసిద్ధుడు రామానుజన్ లెక్కల్లో కొత్త సూత్రాలను నేర్పిన రామానుజన్ మానవ లోకానికి కొత్త అంశాన్ని పరిచయం చేసి చరిత్రలో నిలిచిపోయిన గణిత శాస్త్ర ప్రసిద్ధుడు శ్రీనివాస రామానుజన్ అన్నారు . ఇంగ్లాండ్లో వారితో కలిసి రామానుజన్ అనేక సిద్ధాంతాలు ముఖ్యంగా సంఖ్య వ్యవస్థలో శర్పి లపద్ధతి బీజ గణిత సర్వ సమీకరణాలు దీర్ఘవృత్తాకార ప్రమేయాలు వంటివి అనేకం రాశాడు. ఈ కార్యక్రమంలో కవి పండితుడు బూరోజు గిరిరాజాచారి ,జిల్లా ఎస్సీ ఎస్టీ మానిటరింగ్ కమిటీ సభ్యుడు గంధం నాగరాజు ,గిరిజన సేవా సంఘం రాష్ట్ర నాయకులు చంద్రశేఖర్ నాయక్, తదితరులు పాల్గొన్నారు .



## భీమ్‌గల్ లో పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**బాల్కొండ, విశాల భారతి:** 20 ఏళ్ల విరామం తర్వాత భీమ్‌గల్ పట్టణానికి చెందిన శ్రీ భారతి విద్యాలయం ఉన్నత పాఠశాల విద్యార్థిని, విద్యార్థులు పట్టణంలోని నంది గల్లీలో గల శివ గార్డెన్స్ లో పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం శుక్రవారం ఘనంగా నిర్వహించారు. 200405 విద్యా సంవత్సరాల విద్యార్థులు సంఘటితంగా ఏర్పడి అప్పట్లో తమకు విద్యాబోధనలు నేర్పిన గురువులను ఆత్మీయంగా సత్కరించుకోవడం విశేషం. ఈ మేరకు ఉపాధ్యాయులను సన్మానించారు. పాత మిత్రుల కలయికను సన్మాన గ్రహీతలైన ఉపాధ్యాయులు అభినందించారు. గురువుల ఆశీర్వాదాలు పొందారు. పాత విద్యార్థులందరూ వారు చేస్తున్న వివిధ హోదాలతో సంబంధం లేకుండా కుల మత రహితంగా ఒకటిగా వేడుక నిర్వహించడం ప్రశంసనీయం. చిన్ననాటి జ్ఞాపకాలను నెమరు వేసుకుంటూ ఆనాటి ఉపాధ్యాయుల బోధనలను గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## కల్లాలు లేక కర్షకుల కష్టాలు

- **ధాన్యం ఆరబెట్టడానికి తప్పని తిప్పలు**
- **రహదారిపైనే కుప్పలు పోయాల్సిన దుస్థితి**



**భీమదేవరపల్లి విశాల భారతి** వరికోతలు ముమ్మరంగా సాగుతున్నాయి. దీంతో నూర్పిడి చేసిన వరిధాన్యాన్ని అరబెట్టడానికి రైతులు నానా అవస్థలు పడుతున్నారు. కల్లాలు లేక రోడ్డు పైనే ఆరబెట్టాల్సిన దుస్థితి నెలకొంటుంది. అధికారుల అల సత్వమో, లేక ప్రభుత్వాల నిర్లక్ష్యమో కానీ అన్నదతలను ఆగం జేస్తోంది. కల్లాలు లేకపోవడంతో వరిధాన్యాన్ని రోడ్డుపై కుప్పలుగా పోస్తుండడంతో వాహనదారులు ఇబ్బందులు పడాల్సిన పరిస్థితి ఏర్పడుతోంది. రోడ్ల పైనే ధాన్యం ఆరబోయడం, కుప్పలు చేయడం, తూకం కూడా అక్కడే వేయాల్సిన పరిస్థితి ఉందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా కల్లాల ఏర్పాటుపై ప్రభు త్వాలు, అధికారులు దృష్టి పెట్టాలని మండలంలోని పలువురు రైతులు కోరుతున్నారు.

## నూతన వధువరులను ఆశీర్వదించిన వట్టె జానయ్య



**సూర్యాపేట, విశాలభారతి:** ఆత్మకూర్ ఎస్ మండలం నెమ్మికల్ గ్రామ సమీపంలోని గౌతమి ఫంక్షన్ హాల్ లో శుక్రవారం జరిగిన పిల్లలమర్రి గ్రామ మాజీ సర్పంచ్ సోమగాని లింగస్వామి గౌడ్, అర్చన గార్ల కుమారుని వివాహ వేడుకకు బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర నాయకులు వట్టె జానయ్య యాదవ్ హాజరై నూతన వదువరులను ఆశీర్వదించినారు. ఈ కార్యక్రమంలో నాయకులు వల్లాల సైదులు యాదవ్, జెర్రిపోతుల సందీప్ గౌడ్, సోమగాని సత్య నారాయణ గౌడ్ , బోడపట్ల శ్రీను, లింగాల సైదులు తదితరులు పాల్గొన్నారు.

విశాలభారతి
తెలుగు దిన పత్రిక
GENERAL NEWS
జనరల్ న్యూస్
www.vishalabharati.com
epaper:vishalabharati.com
vishalabharathi Telugu Daily




# గంజాయి పట్టివేత ఆరుగురిపై కేసు నమోదు

- **మత్తుకు బానిసై బంగారు భవిష్యత్తును నాశనం చేసుకోవద్దు**
- **సిఐ బండార్ కుమార్**

**వాజేడు, విశాలభారతి:** జిల్లా వాజేడు మండల పరిధిలోని గుమ్మడిదొడ్డి గ్రామ శివారు లోని శ్మశాన వాటిక వద్ద గల స్క్రాప్ సెగ్రిగేషన్ షెడ్ వద్ద ప్రభుత్వ నిషేదిత గంజాయి తీసుకవచ్చి త్రాగుతున్నారనే నమ్మదగిన సమాచారంతో ఉన్నత అధికారుల ఆదేశాల మేరకు వెంకటాపురం సిఐ బండారి కుమార్ ఆధ్వర్యంలో వాజేడు ఎస్సై వెంకటేశ్వర్లు తమ సిబ్బందితో అక్కడికి వెళ్ళగా, ఆరుగురు వ్యక్తులు అనుమానాస్పద స్థితిలో కనిపించగ, పోలీసులను చూసి పారిపోవు ప్రయత్నం చేయగా, మేము అట్టి వ్యక్తులని అదుపులోకి తీసుకొని విచారించగా కారం జయంత్, కారం పవన్, బోధెబోయిన వినయ్, కారం కృష్ణ మనోహర్, కారం శ్రీ రామ్, మడకం పవన్ అని తెలిపినారు. వారిని తనికి చేయగా, వారి వద్ద సుమారు 1kg గంజాయి దొరికిందని తెలిపారు. ఈ ఆరుగురికి గంజాయి త్రాగే అలవాటు ఉందని అది త్రాగుట ద్వారానే అందరూ స్నేహితులు అయ్యారని, వారి ఆర్థిక అవసరాలు తీర్చుకొనుటకు గాను అప్పుడప్పుడు గంజాయి అధిక ధరకు అమ్మే వారు అని ఒప్పుకోవడం జరిగిందని తెలిపారు. బాల నేరస్తులు కారం పవన్ కారం కృష్ణ మనోహర్ కారం శ్రీ రామ్ ముగ్గురు వ్యక్తులు ఉన్నట్లు తెలిపారు వీరి వద్ద నుండి సుమారు 1kg గంజాయి విలువ రూ. 25000 నీలి రంగు Redmi స్మార్ట్ ఫోన్లు విలువ రూ 20,000 ఎరుపు రంగు Realme స్మార్ట్ ఫోన్01 విలువ 10,000, 55000 విలువ గల వస్తువులు స్వాధీనం చేసుకున్నట్లు పేర్కొన్నారు. యువత చేదువ్యసనలకు బానిశాలై బంగారు భావిశాత్తు పాడుచేసుకోవద్దు గంజాయి వంటి మత్తు పదార్థాలు సరపరా చేసిన, సేవించినా వారి పై కఠిన చర్యలు తీసుకుంటాము. వెంకటాపురం సిఐ బండారు కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో వాజేడు ఎస్సై వెంకటేశ్వర్లు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.





# ఒక్కసారి ఆశీర్వదించండి

- **గత పాలకుల మాట విన్నారు మోసం చేశారు**
- **ఈ ఒక్క సారి మా మాట వినండి.. అభివృద్ధికి తిరుగులేదు**

**వనపర్తి విశాల భారతి :** ఒక్కసారి ఆశీర్వదించి పార్లమెంట్ కి పంపిస్తే, తలుపు తట్టి సంక్షేమ పథకాలు అందుతాయని నాగర్ కర్నూల్ పార్లమెంటు కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి మల్లు రవి అన్నారు. శుక్రవారం గుడ్ మార్నింగ్ వనపర్తి కార్యక్రమాన్ని చేపట్టారు. ఇంటింటికి కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన అభివృద్ధి పనులను, అలాగే ప్రజా పాలనలో సామాన్య ప్రజలకు సైతం సర్వత్ర సమస్యలను పరిష్కరిస్తున్నామన్నారు. గత గడిలా పాలనలో ప్రజలంతా విసిగిపోయి కాంగ్రెస్ తోనే ప్రతి ఒక్కరికి సుసాధ్యమవుతుందని నమ్మకంతో అందలం ఎక్కించారన్నారు. మీరందరు సహకరిస్తే రాహుల్ గాంధీ ప్రధానమంత్రి అయితే కేంద్రం ఇచ్చే 5 పథకాలు, తెలంగాణలో ఆరు పథకాలు నిర్విరామంగా కొనసాగుతాయని గుర్తు చేశారు.

**అనగారిన వర్గాల అభ్యున్నతికి కాంగ్రెస్ తోనే సాధ్యం:**

ఈ సందర్భంగా స్థానిక ఎమ్మెల్యే తుడి మేఘ రెడ్డి మాట్లాడుతూ... దేశంలో ఉన్న బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమవుతుందని ఆయన అన్నారు. వనపర్తి నియోజకవర్గం ప్రజలు మేధావులు, విజ్ఞులు , అనుకున్న కమిట్మెంట్ తో వర్క్ చేస్తారని జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో వాళ్ళు ఇచ్చిన తీర్పు నిదర్శనం అన్నారు. నాగర్ కర్నూల్ పార్లమెంట్ అభ్యర్థి మల్లు రవిని ఆశీర్వదించి కేంద్రానికి పంపిస్తే తెలంగాణ రాష్ట్రం అభివృద్ధిలో పోటీపడి దేశంలో టాప్ లో ఉంటుందన్నారు. కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు రాజేంద్రప్రసాద్, పట్టణ అధ్యక్షుడు చీర్ల చందర్, మున్సిపల్ చైర్మన్ పుట్టపాకల మహేష్, కౌన్సిలర్లు , కాంగ్రెస్ పార్టీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.




# విద్యుత్ షాక్ తో మహిళ మృతి

**నూతనకల్, విశాలభారతి:** ఇంట్లో ఉన్న టేబుల్ ఫ్యాన్ కరెంటు తీగాకు తగిల విద్యుత్ షాక్ తో మహిళ మృతి చెందిన ఘటన మండల పరిధిలోని శిల్పకుండ గ్రామంలో జరిగింది.బొప్పారం గ్రామస్తురాలు అయిన పడకంటి అరుణ వైఫ్ ఆఫ్ రమణాచారి నిన్న తన తల్లి గారి ఇల్లు చిల్పకుంట్ల గ్రామానికి వచ్చి శుక్రవారం ఉదయం 10:30 గంటల సమయంలో తన తండ్రి నూతనంగా నిర్మిస్తున్న ఇంట్లో గల టేబుల్ ఫ్యాను వైరు ప్రమాదవశాత్తు తన ఎడమ చేతికి తగిలి అక్కిడికి అక్కడే స్పృహ తప్పి పడిపోగా వెంటనే చికిత్స నిమిత్తం సూర్యాపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా అప్పటికే అరుణ మరణించినట్లుగా వైద్యులు నిర్ధారించారు అని అసిస్టెంట్ సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ కే. వేంకటేశ్వర రెడ్డి తెలిపారు. మృతురాలికి భర్త ఒక కుమారుడు ఉన్నారని మృతురాలి తండ్రి దేశోజు బ్రహ్మ చారి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు పరిచి దర్యాప్తు ప్రారంభించామని తెలియజేశారు.



# 28న ఆలయ పునః నిర్మాణ మహోత్సవం

**మిర్యాలగూడ, విశాలభారతి:** ఈనెల 28 వ తేదీ ఆదివారం మిర్యాలగూడ పట్టణ చల్లని తల్లి శ్రీ ముత్యాలమ్మ ఆలయ పునః నిర్మాణము భూమిపూజ శిలామయ శంఖుస్థాపన చేయటం జరుగుతుందని ఆలయ కమిటీ అధ్యక్షులు కోల సైదులు ముదిరాజ్ తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా స్థానిక ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి,మునిసిపల్ చైర్మన్ తిరునగర్ భార్గవ్,వార్డు కౌన్సిలర్ తిరునగరు నాగలక్ష్మి భార్గవ్ లు హాజరవుతారని తెలిపారు. ఆలయ నిర్మాణముకు సహాయ సహకారాలు అందించేవారు ఆలయ కమిటీని సంప్రదించాలని తెలిపారు.ఇదే ఆహ్వానంగా భావించి ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

# పోరిక బలరాం నాయక్ గెలుపుకై సైనికుడులా పనిచేయాలి

- **కాంగ్రెస్ గ్రామ పార్టీ అధ్యక్షులు లూనావత్ విజయ్ నాయక్**



**కురవి, విశాలభారతి :** మండలం బంచరాయితండ గ్రామపంచాయతీ కాంగ్రెస్ గ్రామ పార్టీ అధ్యక్షుడు లూనావత్ విజయ్ నాయక్ ఒక ప్రకటనలో తెలిపారు. పార్లమెంట్ నియోజకవర్గం అభ్యర్థి పోరిక బలరామ్ నాయక్ చేతి గుర్తుకు ఓటు వేయాలని గ్రామ పార్టీ అధ్యక్షులు లూనావత్ విజయ్ నాయక్ అన్నారు. ఈ సందర్భంగా బంచరాయితండ కాంగ్రెస్ గ్రామ పార్టీ అధ్యక్షులు లూనావత్ విజయ్ నాయక్ మాట్లాడుతూ మహాలక్ష్మి పథకం తో మహిళ సాధికారిత కోసం పాటు పడిన పార్టీ కాంగ్రెస్ అని ప్రభుత్వం ఏర్పడిన 100 రోజుల్లో 6 గ్యారంటీ పథకాలు అమలు చేసిన పార్టీ కాంగ్రెస్ పార్టీ అని అన్నారు. కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యమని అదే విధంగా, మహబూబాబాద్ పార్లమెంట్ అభ్యర్థి పోరిక బలరామ్ నాయక్ చేతి గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని అన్నారు. అంతేకాకుండా ఈ యొక్క గెలుపుకై ప్రతి కార్యకర్త సైనికుడై పని చేసి గెలిపించుకొని కాంగ్రెస్ పార్టీ సత్తా ఏంటిదో చూపించాలని ఆయన కార్యకర్తలను కోరారు. గతంలో కాంగ్రెస్ పార్టీ ఏ విధంగా పనిచేసిందో గ్రామ ప్రజలకు రాష్ట్ర ప్రజలకు తెలిసిందే అందుకే మన కార్యకర్తలు అందరూ ఒక తాటిపై వచ్చి మన పోరిక బలరామ్ నాయక్ చేతి గుర్తుకు ఓటు వేసి గెలిపించుకోవాలని కోరారు.



# కార్మిక వ్యతిరేక విధానాల పై పోరాటాన్ని ఉధృతం చేస్తాం

- **138వ, మేడే ను జయప్రదం చేయండి**
- **ఐ ఎఫ్ టీ యు అధ్యక్ష కార్యదర్శులు పర్వత కోటేష్ కామ్రేడ్ హలవత్ లింగన్నలు.**

**మహబూబాబాద్, విశాలభారతి:** భారత కార్మిక సంఘాల సమాఖ్య (ఐఎఫ్టియు) మహబూబాబాద్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో 138వ, మేడే విజయవంతం కోసం రాష్ట్ర కమిటీ ప్రచురించిన వాల్ పోస్టర్ ను మహబూబాబాద్ పట్టణంలోని బట్టు అంజయ్య స్మారక భవనం కార్యాలయంలో ఆవిష్కరణ చేయడం జరిగింది. అనంతరం ఐఎఫ్టీయు అధ్యక్ష కార్యదర్శులు కామ్రేడ్ పర్వత కోటేష్ కామ్రేడ్ హలవత్ లింగన్నలు మాట్లాడుతూ.. నరేంద్ర మోడీ ప్రభుత్వం దేశంలో 10 సంవత్సరాల పాలనలో పరిశ్రమల మూతపడి కార్మికుల బజార్నపడి కాంటాక్ట్ కార్మికులకు కనీస వేతనాలు కరువై కోర్టు తీర్పులను పక్కనపెట్టి ఎన్నో పోరాటాలు చేసి సాధించుకున్న 44 కార్మిక చట్టాలను నాలుగు కోడులు గా కుదించి కార్మికులను కట్టు బానిసలుగా చేసే కుట్రకు వడిగట్టిందన్నారు. రైతు వ్యతిరేక చట్టాలను తీసుకొచ్చి రైతులను మోసం చేశాడన్నారు. కులం పేరుతో మతం పేరుతో రాముడు దేవుడి మందిరాల పేరుతో ప్రజల్ని మరొకసారి మోసం చేయడానికి అనేక మాయ మాటలు చెబుతూ మన ముందుకు వస్తున్నారు ఇలాంటి మోసపూరితమైన బిజెపి నరేంద్ర మోడీ మాటలు ప్రజలు కార్మికులు రైతులు నమ్మవద్దని అన్నారు. దేశంలో మత విద్వేషాలను రెచ్చ గొడుతూ ప్రజల మధ్య ఐక్యతను శ్రమజీవుల మధ్య ఐక్యత పై దాడి చేస్తుందన్నారు కార్మిక వర్గం ఇటువంటి విభజన విధానాలను తిప్పికొట్టాలని బిజెపి కార్మిక వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా ఐక్యంగా పోరాడాలని బిజెపి కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక చట్టాల రద్దు ప్రభుత్వ రంగ సంస్థల ను ప్రవేట్కరణ వంటి కార్మిక వ్యతిరేక విధానాలపై మరియు కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్, స్కీం రంగాల కార్మికులను రెగ్యులరైజ్ చేయాలని కార్మిక వర్గం ఐక్యతను విస్తృతం చేసి బలమైన కార్మిక పోరాటాలు నిర్వహించాల్సిన అవసరం ఎంతైనా ఉందని కార్మిక వర్గానికి పిలుపునిచ్చారు. ఈ పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో ఐఎఫ్టియు జిల్లా ఉపాధ్యక్షులు జిల్లా నాయకులు తెలబోయిన లక్ష్మయ్య, తెలబోయిన కృష్ణ, సురేష్, రాజ్ , కుమార్, రామ్మూర్తి, లింగన్న ఉప్పలయ్య, కళ్యాణ్, వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.



# వధూవరులను ఆశీర్వధించిన పెద్ది కృష్ణమూర్తి గౌడ్

**దేవరుప్పుల, విశాలభారతి:** గ్రామానికి చెందిన పసుల రవికోమలత ద్వితీయ పుత్రిక శివానితో బొందుగుల రమేష్‌నర్సమ్మ దంపతుల ఏకైక కుమారుడు నవీన్ తో దేవరుప్పుల మండల కేంద్రం లోని భార్గవి గార్డెన్ వివాహం జరుగగా ఆ వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వధించిన పిఏసిఎస్ డైరెక్టర్, మండల సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు పెద్ది కృష్ణమూర్తి గౌడ్. వారి వెంట నర్రా సోమసుందర్, పసుల రాజు, మండల నాయకులు తోటకురి రమేష్, ఆకుల సంతోష్, పత్తేపురపు శేఖర్, చింత నిఖిల్, కార్తీక్, సిద్ధు, పవన్, అజయ్, అభి, తదితరులున్నారు.




# తెలంగాణ హ్యాండ్ బాల్ ప్రీమియర్ లీగ్ లో కరీంనగర్ కు మొదటి స్థానం

**సైదాపూర్, విశాల భారతి** మంచిర్యాల జిల్లా నస్పూర్ లో ఈనెల 24 నుండి 26 వరకు తెలంగాణ హ్యాండ్ బాల్ అసోసియేషన్ హాయి ఆధ్వర్యంలో ఫస్ట్ తెలంగాణ హ్యాండ్ బాల్ ప్రీమియర్ లీగ్ జరిగింది. సీనియర్ విభాగంలో కరీంనగర్ జిల్లా మహిళల జట్టు మొదటి స్థానం సాధించిందని హ్యాండ్బాల్ అసోసియేషన్ కరీంనగర్ జిల్లా బాధ్యులు, జిట్టవేణి శ్రీనువాస్ ఒక ప్రకటనలో తెలిపారు. వీరి ఎంపిక పట్ల కరీంనగర్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు అంతడుపుల శ్రీనివాస్,యునిస్ పాషా, జిల్లా ఒలంపిక్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు నందెల్లి మహిపాల్, జనార్దన్ రెడ్డి హ్యాండ్ బాల్ అసోసియేషన్ సంఘ బాధ్యులు కలిగేటి శ్రీనివాస్,జేట్టుపల్లి అశోక్,రాజ్ కుమార్, హన్మండ్ల భాస్కర్,వడ్లూరి రాజేందర్, అయితర వేణి శ్రీనివాస్, అనుప్ రెడ్డి,వీర్ పాల్ రెడ్డి మొదలైన వారు అభినందించారు.




# మార్కెట్ లో కాంటాలు వేయాలంటూ ధర్నాకు దిగిన రైతన్నలు

**సూర్యాపేట, విశాలభారతి**: వ్యవసాయ మార్కెట్ లో హమాలీల మెరుపు సమ్మెతో ఒక్క సారిగా శుక్రవారం కాంటాలు నిలిచాయి. ప్లాస్టిక్ బ్యాగులలో కాంటాలు వేయమంటూ, తమకు ఇబ్బందిగా ఉందంటూ హమాలీలు మార్కెట్ వదిలివెళ్లగా.. ఇదే విషయాన్ని రైతులు వ్యవసాయ మార్కెట్ అదికారుల దృష్టికి తీసుక వెళ్ళగా అదికారులు పట్టించుకొక పోవడంతో రైతులు ఆగ్రహంతో హైదరాబాద్ విజయవాడ ఎన్ హెచ్ 65 జాతీయ రహదారిపై రాస్తారోకో చేపట్టారు. దీనితో కిలోమీటర్ల మేర ట్రాఫిక్ స్తంభించింది. కాంటాలు వెంటనే చేపట్టాలని రైతులు డిమాండ్ చేశారు.ఆరుగాలం కష్టపడి పండించిన పంటను వ్యవసాయ మార్కెట్ కు అమ్మకానికి తీసుకొస్తే సరైన గిట్టుబాటు ధర లేకపోవడం, హమాలీలకు,కమిషన్j దారులకు మరియు అధికారుల మధ్య సమన్వయ లోపంతో రైతులం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని ఆవేదన వెలిబుచ్చారు. వ్యవసాయ మార్కెట్ కు శుక్రవారం రోజు సుమారు 30 వేల బస్తాల ధాన్యం రావడంతో కమిషన్ దారులు ధాన్యానికి టెండర్ వేసి కొనుగోలు చేశారు. కానీ సూర్యాపేట వ్యవసాయ మార్కెట్లో హమాలీలకు గన్ని బ్యాగ్స్ ఇవ్వకుండా ప్లాస్టిక్ బస్తాలు ఇవ్వడంతో ఎండ ఆ బస్తాలతో మేము కాంటాలు వెయ్యలేమని సూర్యాపేట హమాలీలు కాంటాలు నిలిపి వెళ్లడంతో రైతులు మార్కెట్ తాళం వేసి హైదరాబాద్ విజయవాడ ఎన్ హెచ్ 65 జాతీయ రహదారిపై రాస్తారోకో నిర్వహించారు. దీంతో సూర్యాపేట మార్కెట్ చౌరస్తా వద్ద హైదరాబాద్ విజయవాడ జాతీయ రహదారిపై భారీగా ట్రాఫిక్ స్తంభించింది. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ గత మూడు నాలుగు రోజుల నుంచి మార్కెట్ కు ధాన్యం తీసుకొచ్చామని, అధికారులు ఈరోజు ధాన్యాన్ని కొనుగోలు చేసి తీరా హమాలీలు కాంటాలు వేయకుండా మధ్యనే వెళ్లిపోవడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని అసలే వర్షాభావ పరిస్థితిలు ఏర్పడుతున్నాయని, మంచినీరు సరైన వసతులు లేకపోవడంతో మార్కెట్లో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని అన్నారు.



# మానసిక ప్రశాంతతను మించినది మరొకటి లేదు

**సూర్యాపేట, విశాలభారతి:** ప్రపంచంలో మానసిక ప్రశాంతతకు మించినది మరొకటి లేదని పుష్పగిరి పీఠాధిపతి శ్రీ జగద్గురు శంకరాచార్య మహాస్వామిజి తెలిపారు శుక్రవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని శ్రీ సంతోషిమాత దేవాలయంలో నూతనంగా ఏర్పాటు చేసిన శ్రీ మానస దేవి విగ్రహ ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమంలో పాల్గొని భక్తులనుద్దేశించి మాట్లాడారు. పరమశివుడు ఒకానొక సమయంలో వైరాగ్యంతో ఉంటూ ఒకేసారి అమితానందాన్ని పొందడంతో మానసా దేవి ఉద్భవించిందని తెలిపారు. మనిషిలో ఆర్థిక ఆరోగ్య ఉద్యోగ ఎన్ని రంగాల్లోనైనా తృప్తిగా ఉన్న మానసిక ప్రశాంతత లేకపోతే ఆ జీవితానికి మనుగడ లేదన్నారు. ప్రతి ఒక్కరు ఆధ్యాత్మిక చింతలను అలవర్చుకోవాలన్నారు. కలియుగంలో నామస్మరణతోనే మోక్షం కలుగుతుందని తెలిపారు. దేవాలయాలు అభివృద్ధి చెందాలంటే భజన కార్యక్రమాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు. మరింత అభివృద్ధి చేసి భక్తులు అధికంగా వచ్చే విధంగా కృషి చేయాలని కమిటీ వారికి తెలిపారు. ఇంతకుముందు స్వామీజీని దేవాలయ ప్రధాన అర్చకులు శర్మ పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. ప్రతిష్ట సందర్భంగా ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. శుక్రవారం పురస్కరించుకొని అమ్మవారికి నూతన ఫస్ట్ వస్త్రములు అలంకరింపజేసి

ఉద్యాపన వ్రతం, మహిళలచే ఒడిబియ్యం, మంగళ హారతులు నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్నప్రసాద కార్యక్రమం చేశారు. ఈ కార్యక్రమంలో శ్రీ పుష్పగిరి శంకరాచార్య మహా సంస్థాన పరిపాలిత దేవాలయాల ధర్మాధికారి ఎంఎల్ఆర్ గుప్తా, శ్రీ సంతోషిమాత దేవాలయం అధ్యక్ష కార్యదర్శులు నూక వెంకటేశం గుప్త బ్రాహ్మండ్లపల్లి మురళీధర్, తదితరులు పాల్గొన్నారు.



# సమస్యల పరిష్కరిష్కరణలో బిజెపి విఫలం

**చిట్యాల, విశాలభారతి:** దేశంలో కార్మిక, కర్షక, మధ్య తరగతి ప్రజల సమస్యల్ని పరిష్కరించడం లో కేంద్రం లోని బీజేపీ ప్రభుత్వం పూర్తిగా విఫలం అయ్యిందని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు జిట్ట నగేష్ విమర్శించారు. చిట్యాల పట్టణ కేంద్రంలోని అయూబ్ నగర్ కాలనీలో శుక్రవారం నాడు సిపిఎం అభ్యర్థి యండి జహంగీర్ గెలుపు కోసం ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మోడీ ప్రభుత్వం కార్పొరేట్ సంస్థలు జాతీయ బ్యాంకు లలో తీసుకున్న రుణాలు,లక్షల కోట్ల రూపాయలు మాఫీ చేసి రైతాంగాన్ని, ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటు పరం చేసిందని ఆవేదన వ్యక్తం చేశారు. బిజెపి అనుసరిస్తున్న ప్రజా, కార్మిక, రైతు వ్యతిరేక విధానాలను ప్రతిఘటించా లంటే సిపిఎం అభ్యర్థి యండి జహంగీర్ ను పార్లమెంటుకు పంపించాలని విజ్ఞప్తి చేశారు. అనంతరం ధాన్యం కొనుగోలు కేంద్రాల్లోని రైతులను, హమాలీలను కలిసి ఓట్లు అభ్యర్థించారు.ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యురాలు జిట్ట సరోజ, మండల నాయకులు శీలా రాజయ్య, గోకుల వెంకట్ రెడ్డి, రమేష్, లక్ష్మి, ఖాసీం,గౌసియా, షరీఫ్, శ్రీను, యాదమ్మ, చంద్రమ్మ తదితరులు పాల్గొన్నారు.



## గజస్తంభ పున:ప్రతిష్టాపన చేసిన మాజీ మంత్రి ఎర్రబెల్లి

**దేవరుప్పుల, విశాలభారతి:** మండల కేంద్రంలోని ఉప్పుల మల్లన జాతరను పురస్కరించుకుని శ్రీ భ్రమరాంభ మల్లికార్జున స్వామి దేవాలయంలో నూతన గజస్తంభ పున:ప్రతిష్టాపన కార్యక్రమానికి హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించిన మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు వారి వెంట బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు తీగల దయాకర్ గౌడ్,బీఆర్ఎస్ జిల్లా నాయకుడు పల్లా సుందర్ రాంరెడ్డి, బీఆర్ఎస్ నాయకుడు ఏల సోమసుందర్, ఆలయ అర్చకులు పెద్దాపురం వెంకటేశ్వర శర్మ,గజస్తంభ బహుకరణ మునగాల ఉమేశ్ కుటుంబ సభ్యులు, గ్రామస్తులు తదితరులున్నారు.



## నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ మంత్రి ఎర్రబెల్లి

**దేవరుప్పుల, విశాలభారతి:** పెద్దమదూరు గ్రామ పర్రేల తండా గ్రామానికి చెందిన బానోత్ అచ్చమ్మనరసింహ దంపతుల కూతురి వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు. వారి వెంట బిఆర్ఎస్ జిల్లా నాయకుడు పల్లా సుందర్ రాంరెడ్డి, మాజీ ఎంపీపీ కొల్లూరి సోమన్న, పాలకుర్తి నియోజకవర్గ యూత్ అధ్యక్షుడు గడ్డం రాజు, మండల పార్టీ ఉపాధ్యక్షుడు నల్లా ఉమేష్, యువజన నాయకుడు వంగ అర్జున్, మండల పార్టీ యూత్ అధ్యక్షుడు బానోత్ నవీన్ నాయక్, నాయకులు పానుగంటి కృష్ణ, రోశాలు, బానోత్ కిరణ్, దేవా, రవి, లింగం తదితరులున్నారు.




## 138వ మే డే ను జయప్రదం చేయండి

- సిపిఐ మరిపెడ మండల కార్యదర్శి మారగాని బాలకృష్ణ

**మరిపెడ, విశాలభారతి:** ప్రపంచవ్యాప్తంగా 138వ మేడేను శ్రామిక కార్మిక వర్గాలు రైతు లేబర్ యూనియన్ వర్గాలు మేడేను విజయవంతం చేయాలని కార్మిక సంఘాలన్నీ ఏకమై 138వ మే డే విజయవంతం చేయాలని 1867 మొదటి మేడే కార్మిక సంఘాలుగా ఏర్పడి జరపడం జరిగింది 12 గంటలు ఉన్న పని దినాన్ని ఎనిమిది గంటల పరిధినాలపై కదం తొక్కిన కార్మిక కార్మిక వర్గాలు మేడే ద్వారా సాధించుకొని విజయవంతమైనాయి భారత దేశంలో పెట్టుబడిదారుల పాలను అంతం చేసి ఎర్రకోటపై ఎర్ర జెండా ఎగరేయడమే కార్మిక ప్రధాన లక్ష్యం భారతదేశంలో 75 సంవత్సరాల స్వాతంత్ర భారతంలో కార్మిక వర్గాలు దశాబ్ద కాలంగా పోరాడి సాధించుకున్న 44 కార్మిక చట్టాల్లో 29 కార్మిక చట్టాలను సమూలంగా రద్దుచేసిన బిజెపి ప్రభుత్వానికి రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్పి శ్రామిక కార్మిక వర్గాల అనుకూలమైన ఇండియా కూటమిని అభ్యర్థులను గెలిపించాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిపిఐ పట్టణ కార్యదర్శి మల్లెపాక యాకన్న ఏఐసిటియు నాయకులు నారాయణ,అంజి ,వెంకన్న ,పాక ఎంకన్న ,రమేష్, సైదులు, బద్రి రమేష్, తదితరులు పాల్గొన్నారు.



## మల్కాజ్గిరి పార్లమెంట్ ఎన్నికల్లో ఈటెల రాజేందర్ గెలుపు ఖాయం

- బీజేపీ నేత వడ్డేపల్లి రాజేశ్వర్ రావు

**కూకట్ పల్లి, విశాలభారతి**: మల్కాజిగిరి పార్లమెంటు నియోజకవర్గం బిజెపి పార్టీ అభ్యర్థి ఈటెల రాజేందర్ కు రోజురోజుకు ప్రజల్లో మద్దతు పెరుగుతూ వస్తుందని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వర్ రావు అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా శుక్రవారం కూకట్ పల్లి నియోజకవర్గంలోని బాలానగర్ డివిజన్ పరిధిలో ఈటెల రాజేందర్ ఇంటిటి ఎన్నికల ప్రచార కార్యక్రమం నిర్వహించారు. సందర్భంగా వడ్డేపల్లి రాజేశ్వరరావు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని చూసి త్వరలో జరగబోయే లోక్ సభ ఎన్నికల్లో పార్లమెంట్ నియోజకవర్గ అభ్యర్థి ఈటల రాజేందర్ ను భారీ మెజారిటీతో గెలిపిస్తే మల్కాజ్గిరి నియోజ కవర్గం ఎంతో అభివృద్ధి చెందుతుందని, అదే విధంగా పేదల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్న బిజెపికి ఈసారి ప్రజలు బ్రహ్మరథం పట్టాలని సూచించారు. గడచిన పదేళ్ల అభివృద్ధిని చూసి మోదీ నాయకత్వాన్ని గుర్తించి ఓటు వేయాలని, అదేవిధంగా రేపటి తరాలకు మంచి భవిష్యత్తు అందాలంటే ఒక బీజేపీ పార్టీతోకే సాధ్యమవుతుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర, జిల్లా, డివిజన్ నాయకులు, వివిధ మోర్చాల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# మాదకద్రవ్యాల నిర్మూలనే లక్ష్యం

- గంజాయి అక్రమ రవాణ, విక్రయించిన కఠిన చర్యలు
- 5 కోట్ల 10 లక్షల విలువ గల 2043 కేజీల గంజాయి దగ్ధం



**నార్కట్ పల్లి, విశాలభారతి**: జిల్లా పరిధిలో మాదకద్రవ్యాల నిర్మూలనే లక్ష్యంగా పనిచేస్తున్నామని నల్లగొండ జిల్లా ఎస్పీ చందనా దీప్తి ఐపీఎస్ తెలిపారు. జిల్లా వ్యాప్తంగా అక్రమ గంజాయి రవాణా పైన జిల్లా పోలీసుల ఉక్కుపాదం మోపడం తో పాటు అక్రమ గంజాయి నివారణ పైన నిరంతర నిఘా పెడుతూ జిల్లా వ్యాప్తంగా అన్ని పోలీస్ స్టేషన్ ల పరిధిలలో 39 కేసులలో 2043 కేజీల గంజాయిని సీజ్ చేసి కోర్టు ఉత్తర్వుల ప్రకారం నిర్మానుష్యంగా జనావాసానికి దూరంగా ఉన్నటువంటి నార్కట్ పల్లి మండలం గుమ్మల బావి పోలీస్ ఫైరింగ్ రేంజ్ నందు నేడు జిల్లా యస్.పి, డ్రగ్ డిస్పోజల్ కమిటీ అధ్వర్యంలో నిర్వీర్యం చేయడం జరిగింది. ఈ సందర్భంగా యస్.పి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలోనే నల్లగొండ జిల్లాను మాదకద్రవ్యాల రహిత జిల్లాగా చేయడమే లక్ష్యంగా జిల్లా పోలీసులు అక్రమ గంజాయి సరఫరా చేయు వారి పైన ప్రత్యేక నిఘా పెడుతూ 39 కేసులలో 2043 కిలోల గంజాయిని సీజ్ చేసి నిర్వీర్యం చేయడం జరిగిందని తెలిపారు. జిల్లా పరిధిలో అక్రమ గంజాయి, డ్రగ్స్ రవాణా మరియు వినియోగం అరికట్టడానికి కట్టుదిట్టమైన చర్యలు తీసుకొంటున్నమని మత్తు పదార్థాల రవాణా మీద ఎన్నో దాడులు నిర్వహిస్తూ, ఎంతో మందిని అరెస్టు చేసి జైలు పాలు చేస్తూ కఠిన చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు.యువత తెలిసి తెలియక మత్తు పదార్థాల బారిన పడడం వల్ల యువత యొక్క బంగారు భవిష్యత్తు నాశనం అవుతోందని, యువత యొక్క శారీరక మానసిక ఆరోగ్యాన్ని మత్తు పదార్థాలు విచ్ఛిన్నం చేస్తున్నాయని అన్నారు. నిషేధిత డ్రగ్స్ వాడడం వల్ల ఎన్నో రోడ్డు ప్రమాదాలు,ఇతర నేరాలకు పాల్పడుతూ కుటుంబాలు విచ్ఛిన్నం అవుతున్నాయని పేర్కొన్నారు. నిషేధిత డ్రగ్స్ మరియు ఇతర మత్తు పదార్థాల వాడకం పట్ల విద్యార్థులు ఆకర్షితులు కావద్దని సూచించారు. జిల్లాలో యువతలో మత్తు పదార్థాల వినియోగం వల్ల కలిగే అనర్థాల పట్ల కళాశాలల్లో పాఠశాలల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. తల్లిదండ్రులు తమ పిల్లల జీవితం నాశనం చేసుకోకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఎవరైన గంజాయి, డ్రగ్స్, ఇతర మత్తు పదార్థాలను సరఫరా చేస్తున్నట్లు సమాచారం తెలిస్తే, టోల్ ఫ్రీ నంబర్ 8712671111 కి సమాచారం తెలపాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎఎస్పీ రాములు నాయక్, ఎస్.బి డిఎస్పీ రమేష్,డి.ఎస్.పి శివరాం రెడ్డి, నార్కట్పల్లి సీఐ కైగూరి నాగరాజు, నార్కెట్పల్లి ఎస్సై అంతిరెడ్డి, అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## నీటిని వృధా చేస్తే వ్యదే

**పాలకీడు, విశాలభారతి:** మండలం కేంద్రంలోని కోమటికుంట గ్రామంలో మిషన్ భగీరథ నీరు వృధాగా పోతున్న ఎవ్వరు కూడా పట్టించుకునే సందర్భం లేక అనేక లీటర్ల నీరు వృధా గా పోతున్నవి.ఇప్పటికే పాలకీడు మండలం లోని అనేక గ్రామాలు నీరు లేక, బోర్లు ఎండిపోయి బయట నుంచి వచ్చే ట్యాంకర్ల పై ప్రజలు ఆధారపడుతున్నారు. ముఖ్యంగా కృష్ణ నది పరిసర ప్రాంతాలు అయిన జానపహాడ్, రావి పహాడ్, మహంకాళిగూడెం, శూన్యపహాడ్, కోమటికుంట, హనుమయ్య గూడెం వంటి గ్రామాలలో బోర్లు, భావిలు ఎండిపోయి నీరు లేక అల్లాడుతుంటే ఉన్న కొద్దిపాటి నీటిని కూడా ఉపయోగించుకోలేక ఈవిధంగా మిషన్ భగీరథ నీరు లికేజి రూపంలో వృధా గా పోతున్నాయి. ఇప్పటికైనా కోమటికుంట గ్రామ సంబంధిత సిబ్బంది వృధాగా పోతున్న మిషన్ భగీరథ నీటి లికేజి కి మరమ్మత్తులు చేసి మరోసారి నీరు వృధాగా పోకుండా చూడాలి అని గ్రామ ప్రజలు అధికారులను కోరుతున్నారు.

## మంగళ సూత్రాలు లాక్కున్నది ఎవరు?



**నేరేడుచర్ల, విశాలభారతి:** మంగళ సూత్రాలు లాక్కున్నది ఎవరో బిజెపి నాయకత్వం స్పష్టం చేయాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం సూర్యాపేట జిల్లా ప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనుంజయ నాయుడు సూటిగా ప్రశ్నించారు. శుక్రవారం నాడు ఆయన పాలక వీడు మండల కేంద్రంలో అఖిల భారత యువజన సమాఖ్య ఏఐవైఎఫ్ సూర్యాపేట జిల్లా అధ్యక్షుడు చిలకరాజు శ్రీను తో కలిసి విడుదల చేసిన పత్రికా ప్రకటనలో ఇటీవల కాలంలో భారతదేశం ప్రపంచ దేశాల ముందు తలవంచుకునే విధంగా జరిగిన మణిపూర్ అల్లర్లను సృష్టించింది ఎవరని పెద్ద నోట్ల రద్దుతో నల్లధనం వెలికి వస్తుందని ప్రజలను మోసం చేసింది ఎవరని, పుల్వామా ఘటనలో వీర జవానుల ఉసురుతీసింది ఎవరని, నల్ల చట్టాలు రద్దు చేయాలని దేశ రాజధాని ఢిల్లీలో రైతులు 13 నెలల పాటు ఉద్యమించి గడ్డ కట్టే చలిలో రైతులపై కూల్ వాటర్ క్యాన్ లు ప్రయోగించి సుమారు 1000 మంది రైతుల ప్రాణాలు పుట్టలు పెట్టుకున్నది ఎవరని ఆయన ప్రశ్నించారు. నరేంద్ర మోడీ కంటే ముందు ఈ దేశానికి 14 మంది ప్రధానులు పనిచేశారని వారంతా చేసిన అప్పు 53 లక్షల కోట్లు మాత్రమేనని పది సంవత్సరాల కాలువలో 113 లక్షల కోట్ల రూపాయల అప్పుల్లో భారతదేశాన్ని ముంచిన నరేంద్ర మోడీకి మళ్ళీ ఓటు అడిగి అర్హత ఉన్నదా అని పది సంవత్సరాల తన పదవీకాలంలో ఒక్క ప్రభుత్వ రంగ సంస్థను సృష్టించ లేకపోయినా గత ప్రధానులు సృష్టించిన అన్ని రకాల ప్రభుత్వ రంగ సంస్థలను నవరత్నాలను అంబానీ అదానీలకు కారు చౌకగా అనగా 60 లక్షల కోట్ల రూపాయల విలువ చేసే ప్రభుత్వ రంగ సంస్థలను కేవలం ఆరు లక్షల కోట్ల రూపాయలకు మాత్రమే కట్టబెట్టి వారు ఇచ్చే పార్టీ పండు తో మూడోసారి అధికారంలోకి రావాలని చేస్తున్న ప్రయత్నాలను యావత్తు యువత రైతులు వ్యవసాయ కూలీలు గ్రామీణ మరియు పట్టణ కార్మికులు మహిళలు గమనించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. తాము అధికారంలోకి వస్తే సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలు కల్పిస్తామని గత ఎన్నికల మేనిఫెస్టోలో హామీ ఇచ్చి ఉన్నారని అంటే పది సంవత్సరాల కాలంలో 20 కోట్ల ఉద్యోగాలు ఇవ్వాల్సిద్ది పోయి కేవలం 6 లక్షల మాత్రమే ఇచ్చి చేతులు దులుపుకున్నారని ఆయన దుయ్యబట్టారు.



## మండల యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి పగిడి నిఖిల్

**నేరేడుచర్ల , విశాలభారతి:** మండలంలో హుజూర్నగర్ నియోజకవర్గం ఎమ్మెల్యే మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆదేశానుసారం మండల యూత్ కాంగ్రెస్ కమిటీని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొనతం చిన్న వెంకటరెడ్డి ఆదేశాల ప్రకారం మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు దొరపల్లి రవి ఆధ్వర్యంలో మండల యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శిగా పగిడి నిఖిల్ యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులుగా సిరికొండ హరీష్ మండల యూత్ కాంగ్రెస్ కమిటీ ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో నేరేడుచర్ల మున్సిపల్ చైర్మన్ బచ్చలకూరి ప్రకాష్ కౌన్సిలర్, నాగయ్య సింగిల్ విండో డైరెక్టర్ సురేష్ రెడ్డి మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు యూత్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎస్ ఎస్ ఐ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## మే డే ను జయప్రదం చేయండి

- సిపిఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి

**సూర్యాపేట, విశాలభారతి**: ప్రపంచ కార్మిక దినోత్సవం మేడేను వాడవాడలా ఘనంగా నిర్వహించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి అన్నారు. శుక్రవారం కృష్ణా టాకీస్ ఏరియాలోని సీతారామపురంలో నిర్వహించిన సిపిఎం పార్టీ వన్ టౌన్ కమిటీ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరై ఆయన మాట్లాడారు.1886 లో అమెరికాలోని చికాగో నగరంలో 18 గంటల పని విధానానికి వ్యతిరేకంగా 8 గంటల పని విధానం కావాలని కార్మికులు సమ్మె చేస్తే యాజమాన్యం, పోలీసులు జరిపినదాడిలో తమ రక్తాన్ని చిందించిపోరాడి కార్మికులు తమ హక్కులను సాధించుకున్నారని అన్నారు. అప్పటినుండి నేటి వరకు ప్రపంచ వ్యాప్తంగా ఉన్న కార్మికులు మే ఒకటవ తేదీన మే డే ఉత్సవాలను జరుపుకుంటున్నారని అన్నారు. దేశంలో బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుండి కార్మిక వర్గంపై అనేక భారాలు మోపుతూ కార్మిక వ్యతిరేక చట్టాలను తీసుకొస్తుందని అన్నారు. కార్మికులకు పని గంటలు పెంచి సంగం పెట్టుకునే హక్కును కాలరాస్తుందని అన్నారు. విపరీతంగా ధరలు పెంచి పేదలపై అనేక బారాలు మోపిందని విమర్శించారు. రైతు వ్యతిరేక మూడు నల్ల చట్టాలను తీసుకువచ్చి రైతుల మనుగడకి నష్టం కలిగించే చర్యలకు బిజెపి ప్రభుత్వం పాల్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. అనేకపోరాటాల ద్వారా సాధించుకున్న ఉపాధి హామీ చట్టాన్ని రోజురోజుకు బిజెపి ప్రభుత్వం నిర్వీర్యం చేస్తుందని విమర్శించారు. రానున్న పార్లమెంటు ఎన్నికల్లో కార్మిక,ప్రజా రైతు వ్యతిరేక విధానాలను అనుసరిస్తున్న బిజెపిని ఓడించాలని పిలుపునిచ్చారు. ఈ ఎన్నికల్లో లౌకిక,ప్రజాస్వామ్యక పార్టీలను గెలిపించాలని పిలుపునిచ్చారు. తెలంగాణ రాష్ట్రంలోని 16 ఎంపీ స్థానాల్లో కాంగ్రెస్ పార్టీకిమద్దతు ఇస్తున్నామన్నారు. భువనగిరి పార్లమెంటు స్థానంలో మాత్రంసిపిఎం పార్టీ స్నేహపూర్వక పోటీ చేస్తుందన్నారు. సిపిఎం పట్టణ కమిటీ సభ్యులు షేక్ సైదులు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు ఎల్గూరి గోవింద్, దండ వెంకట్ రెడ్డి, సిపిఎం వన్ టౌన్ కార్యదర్శి వల్లపు దాసు సాయికుమార్, పట్టణ కమిటీ సభ్యులు మామిడి పుల్లయ్య, అర్వపల్లి లింగయ్య, మామిడి సుందరయ్య, గండమల్ల భాగ్యమ్మ, పిట్టల రాణి, శశిరేఖతదితరులు పాల్గొన్నారు.

## పోలింగ్ కేంద్రాలను సిద్ధంగా ఉంచాలి

- 1201 పోలింగ్ కేంద్రాల్లో వెబ్ కాస్టింగ్ కొరకు ఏర్పాట్లు
- జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ యస్ వెంకట్రావు




**సూర్యాపేట, విశాలభారతి:** పోలింగ్ కేంద్రాల్లో అన్ని మౌలిక సదుపాయాలు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ వెంకట్రావు అన్నారు. శుక్రవారం వెబెక్స్ వీడియో కాన్ఫరెన్స్ జిల్లా ఎస్పీ రాహుల్ హెగ్డే ,జిల్లా అదనపు కలెక్టర్లు సిహెచ్. ప్రియాంక, బిఎస్ లతా తో కలిసి నిర్వహించారు. వేసవికాలం దృష్టిలో ఉంచుకొని పోలింగ్ కేంద్రాల వద్ద ఓటర్లకు ఇబ్బందులు తలెత్తకుండా చలువ పందిళ్లు, త్రాగునీరు, విద్యుత్ సౌకర్యం, టాయిలెట్స్ ఉండేవిధంగా చర్యలు చేపట్టాలన్నారు. వికలాంగులు వయోవృద్ధుల కోసం ప్రతి పోలింగ్ కేంద్రంలో ర్యాంపులు, వీల్ చైర్స్ అందుబాటులో ఉంచాలని కలెక్టర్ తెలిపారు. పోలింగ్ కేంద్రాలు ఉన్న పాఠశాలల యొక్క బాధ్యతను పంచాయతీ సెక్రటరీలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రతిరోజు పోలింగ్ కేంద్రాలను శుభ్రపరచాలని కలెక్టర్ పేర్కొన్నారు.1201 పోలింగ్ కేంద్రాలలో వంద శాతం వెబ్ కాస్టింగ్ చేయనున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఎలాంటి తప్పులు జరగకుండా చూడాలని ఏ చిన్న తప్పైనా సెంట్రల్ ఇష్యూ అవుతుందని కావున జాగ్రత్తగా ఎన్నికల ఏర్పాట్లు నిర్వహించాలని కలెక్టర్ సూచించారు. పోలింగ్ జరిగే రోజున పోలింగ్ తీరును, కేంద్రాలను సీఈవో కూడా పరిశీలిస్తారని కలెక్టర్ తెలిపారు. పోలింగ్ కేంద్రాలలో అన్ని మౌలిక వసతులు కల్పిస్తున్నట్లు పేర్కొన్నారు. జిల్లా ఎస్పీ రాహుల్ హెగ్డే మాట్లాడుతూ క్రిటికల్ పోలింగ్ స్టేషన్లో లోన బయట కూడా సిసి కెమెరాలు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. పోలింగ్ కేంద్రాల వద్ద ఓటర్లు స్వేచ్ఛగా ఓటు హక్కుని వినియోగించుకునే విధంగా పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేస్తున్నట్లు ఎస్పీ పేర్కొన్నారు. ఏ అధికారికి మొబైల్ అనుమతి లేదని ఎస్పీ తెలిపారు. ఈ వేబెక్స్ వీడియో కాన్ఫరెన్స్ లో ఆర్డీవోలు, తాసిల్దార్లు, ఎంపీడీవోలు, ఎంపీవోలు, పంచాయతీ సెక్రటరీలు, పోలీసు అధికారులు, బిఎస్ఎన్ఎల్ అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

## మూడున్నర లక్షల నగదు పట్టివేత

- కురవి ఎస్ కి గోపి



**కురవి, విశాలభారతి:** కురవి మండలంలోని ఎస్సై గోపి తన సిబ్బందితో చేపట్టిన వాహనాల తనిఖీ లో శుక్రవారం నగదు పట్టుబడింది. ఎన్నికల నియమావళి ప్రకారం ఏబైవేల రూపాయలకు మించి ఉండకూడదు. మండలంలోని నేరడ శివారు బాల్య తండాకు చెందిన ఓ వ్యక్తి ఎటువంటి ఆధారాలు లేకుండా మూడున్నర లక్షల రూపాయలతో పట్టుబడ్డాడు. పట్టుబడిన నగదును ఎన్నికల ఫ్లైయింగ్ స్క్వాడ్ టీం కు అప్పగించినట్లు ఎస్సై గోపి తెలిపారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ... రాబోయే పార్లమెంటు ఎన్నికల నోటిఫికేషన్ జారీ అయిన నేపథ్యంలో మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ పకడ్బందీగా అమలు జరుగుతుందన్నారు. ఎన్నికల ప్రవర్తన నియమాలను ఉల్లంఘించిన వారిపై కేసులు నమోదు చేసి నిబంధనల ప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.



## బాలాజీ హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత మెడికల్ క్యాంపు

**పాలకీడు, విశాలభారతి:** మండల కేంద్రం లోని డెక్కన్ సిమెంట్స్,భవానిపురం సున్నపురాయి గని డెక్కన్ సిమెంట్స్ లిమిటెడ్ కర్మాగార యాజమాన్యం వారి సౌజన్యంతో బాలాజీ హాస్పిటల్స్ , మిర్యాలగూడ వారిచే డెక్కన్ సిమెంట్స్ కర్మాగార ఆడిటోరియం నందు పరిసర గ్రామాల ప్రజల కోసం, మహిళల ఆరోగ్యం, ఎముకల వ్యాధులు, రక్త పోటు, మధుమేహం, నరాల సంబంధ సమస్యలు మరియు సాధారణ వ్యాధులకు సంభందించిన, నిపుణులైన డాక్టర్ లచే వైద్య ఆరోగ్య శిబిరంను నిర్వహించారు. ఇట్టి వైద్య శిబిరాన్ని సంస్థ వైస్ ప్రెసిడెంట్ (వర్క్స్) యన్.శ్రీనివాస రాజు ప్రారంభించి ఆరోగ్య రక్షణ ద్వారా మన కుటుంబ ఆర్థిక పరిస్థితిని మెరుగు పర్చుకోవాలని తెలిపారు. మెరుగైన ఆరోగ్యం తో కూడిన కుటుంబ వ్యవస్థ కలిగిన దేశం ఎల్లప్పుడు సుసంపన్నంగా ఉంటుందని సంస్థ చీఫ్ జనరల్ మేనేజర్(పి& ఏ) నాగ మల్లేస్వర రావ్ తెలిపారు.ఇట్టి వైద్య శిభిరం లో బాలాజి హాస్పిటల్స్ డాక్టర్లు శ్రీ అభిషేక్, డాక్టర్ మల్లికార్జున్, డాక్టర్ నాగేందర్ , డాక్టర్ నవీన్ కుమార్ మరియు ల్యాబ్ సిబ్బంది, నర్సింగ్ సిబ్బంది , డెక్కన్ సిమెంట్ హాస్పిటల్ సిబ్బంది, మరియు సహాయ సిబ్బంది మీసాల మరియమ్మ సేవలందించగా, సుమారు 300 మంది ప్రజలు డెక్కన్ సిమెంట్స్ లిమిటెడ్ యాజమాన్య వారు అందించిన రవాణా సౌకర్యం, ఆహారం తో పాటు, డాక్టర్ల చే సూచించబడిన మందులను ఉచితముగా పొంది తమ హర్షం వ్యక్తం చేశారు. ప్రతి సంవత్సరం డెక్కన్ సిమెంట్స్ వారు ఈ విధంగా ఉచిత మెడికల్ క్యాంపు ఏర్పాటు చేసి మేము ఉచితంగా చెకప్ లు చేపించుకొని, వాటికి సంబందించిన మెడిసిన్స్ కూడా మాకోసం ఉచితంగా ఇచ్చేలా ఏర్పాటు చేసిన డెక్కన్ సిమెంట్స్ వారికి ప్రజలు కృతజ్ఞతలు తెలియజేసారు.



# అంగరంగ వైభవంగా దేవతామూర్తుల ప్రతిష్ట మహోత్సవాలు

■ వేలాది మందితో మహా అన్నదానం

**నడిగూడెం, విశాలభారతి:** మండలంలోని రామాపురం గ్రామంలో నూతనంగా నిర్మించిన బాల గుర్రప్ప స్వామి, గంగమ్మ , చౌడమ్మ, శ్రీకృష్ణ ,లక్ష్మి ,సరస్వతి , నందీశ్వరుడు, పోతురాజు ల ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమం శుక్రవారం వేద పండితుల, పూజా కార్యక్రమాలతో ముగిసింది. తిరుమల తిరుపతి దేవస్థాన ఆలయ అర్చకుల, శిష్య బృందం,వేరు వేరు ప్రాంతాల నుండి వచ్చిన వేద పండితుల సమక్షంలో ప్రతిష్ట కార్యక్రమం నిర్వహించారు. స్థిర ప్రతిష్ట మహోత్సవం తదుపరి మహా అన్నదాన కార్యక్రమంలో వేలాది మంది భక్తులు పాల్గొన్నారు. కార్యక్రమానికి ,అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని విజయవంతం చేసిన వారినీ పేరుపేరునా కమిటీ సభ్యులు ధన్యవాదాలు తెలిపారు. అనంతరము తెలంగాణ సాయుధ పోరాట యోధులు కుక్కడప్పు రంగయ్య వారసులైన వెంకటేశ్వరరావును కమిటీ సభ్యులు , ప్రోగ్రెసివ్ జర్నలిస్ట్ అసోసియేషన్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ఏనుగుల వీరాంజనేయులు, మారిశెట్టి నరసింహారావు, రాజుల గురుస్వామి, మరెడ్డి వెంకటరెడ్డి తదితరులు ఘనంగా సన్మానించారు.



# ఎమ్మెల్యే జిఎంఆర్ ఆధ్వర్యంలో ఈద్ మిలాప్

**పటాన్ చెరు, విశాలభారతి**: వచ్చే నెల 6న పటాన్ చెరు పట్టణంలోని జిఎంఆర్ కన్వెన్షన్ సెంటర్లో నియోజకవర్గస్థాయి ఈద్ మిలాప్ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. శుక్రవారం సాయంత్రం పటాన్ చెరులో ఏర్పాటు చేసిన సమావేశంలో నియోజకవర్గ పరిధిలోని ముస్లిం మత పెద్దలు, బిఆర్ఎస్ పార్టీ మైనార్టీ విభాగం నాయకులతో ఆయన సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి మాట్లాడుతూ.. రంజాన్ సందర్భంగా ప్రతి ఏటా నిర్వహించే ఇఫ్తార్ విందు కార్యక్రమాన్ని కొన్ని అనివార్య కారణాల వలన ఈ సంవత్సరం ఏర్పాటు చేయడం జరగలేదని తెలిపారు. ఈ నేపథ్యంలో ఈద్ మిలాప్ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు చెప్పారు. నియోజకవర్గంలోని ముస్లింలందరూ పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయకుమార్, మాజీ జెడ్పిటిసి బాల్ రెడ్డి, సీనియర్ నాయకులు సోమి రెడ్డి, నగేష్ యాదవ్, మెరాజ్ ఖాన్, ముస్లిం మత పెద్దలు పాల్గొన్నారు.



# ప్రభుత్వ భూమిలో ఎదెచ్చగా అక్రమ నిర్మాణాలు

■ అసలు సర్వే నెంబర్ 366 లో ప్రభుత్వ భూమి ఎంత ?

**కీసర, విశాలభారతి:** గ్రామ రెవెన్యూ పరిధిలో గల సర్వే నంబర్ 366 మూడు భాగాలుగా ఉన్నాయి 366/1,366/2,366/3 ఇట్టి సర్వే నంబర్ లో వీకర్ సెక్షన్ కింద 1984 లో 120 గజాల చొప్పున లబ్ధిదారులకు అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం పట్టాలు పంపిణీ చేయడం జరిగింది.ఇట్టి సర్వే నెంబర్ లో వికర్ సెక్షన్ కాలానికి ఇచ్చిన భూమి పొగ మిగులు పట్ట భూమి కూడా ఉంది.అట్టి పట్ట భూమిని ఈ మధ్య కాలంలో లేట్ చేసి ప్లాట్లుగా అమ్మినా పట్టదారులు.వికర్ సెక్షన్ కాలానికి అనుకొని ఉన్న భూమిలో కొందరు ఇండ్లు నిర్మిస్తున్నారు.అయితే అది పట్ట భూమి హా ప్రభుత్వ భూమి హా అని కాలని వసూలు అనుకుంటున్నారు. అలాగే ఓ వ్యాపారి ఏకంగా ప్రహరీ గోడ కట్టి సిమెంట్ ఇటుకలు తయ్యారి కేంద్రం ఏర్పాటు చేసుకున్నాడు. కావున సర్వే నెంబర్ 366 లోని ప్రభుత్వ భూమి సర్వే చేసి ఏమైనా మిగులు భూమి ఉంటే తీయించాలి అని కీసర తహాశీల్దార్ ను కోరుతున్న కీసర గ్రామస్థులు. మిగులు భూమి ఏమైనా ఉంటే ప్రజా అవసరాల కోసం ఉపయోగించగలరు అని ఆశిస్తున్న కాలని వసూలు కోరుతున్నారు.



# కాంగ్రెస్ పార్టీ గెలుపు అభివృద్ధికి మలుపు

**కూకట్ పల్లి, విశాలభారతి:** కాంగ్రెస్ పార్టీ కుటుంబం లాంటిదని సమస్య ఇంట్లోనే పరిష్కరించు కోవాలని, కాదని రచ్చకెక్కితే అలాంటి వారిని పార్టీ ఎట్టి పరిస్థితులోను ఉపేక్షించబోదని మేడ్చల్ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి హెచ్చరించారు. కూకట్ పల్లి పార్టీ ఇంచార్జ్ బండి రమేష్, కోఆర్డినేటర్ వినయ్ రెడ్డిలతో కలిసి నియోజకవర్గస్థాయి నాయకులతో శుక్రవారం బాలానగర్లోని పార్టీ కార్యాలయంలో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా హరివర్ధన్ రెడ్డి మాట్లాడుతూ ఐదు నుంచి పది మందితో బూత్ కమిటీల ఏర్పాటును ఒకటి రెండు రోజుల్లోనే పూర్తి చేయాలన్నారు. పార్టీకి వ్యతిరేకంగా ఎవరూ సోషల్ మీడియాలో ఎలాంటి పోస్టులు పెట్టవద సూచించారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బండి రమేష్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ గెలుపు అభివృద్ధికి మలుపు అని, మల్కాజ్గిరి పార్లమెంటు నియోజకవర్గంలో పట్నం సునీత మహేందర్ రెడ్డి ఎట్టి పరిస్థితుల్లో గెలిచి తీరాలన్నారు. ఎంపీ గెలుపు ద్వారా నియోజకవర్గ ప్రజలకు అండ, గౌరవం, గుర్తింపు కల్పిస్తాయన్నారు. ఎన్నికల అనంతరం నియోజకవర్గంలోని ప్రతి సమస్యను పరిష్కరిస్తా మన్నారు. డివిజన్ నాయకులు ప్రతి ఒక్క కార్యకర్తను కలుపుకుని పోవాలని, విభేదాలను విడిచి పెట్టాలని సూచించారు. కోఆర్డినేటర్ వినయ్ రెడ్డి మాట్లాడుతూ నాయకులు అందరిని కలుపు వెళ్లాలన్నారు ఎవరు తనను వ్యక్తిగతంగా పిలవలేదని భావించవద్దన్నారు. పార్టీ గెలుపు మనందరి పైన ఉందన్నారు ఎన్నికలలో కష్టపడి పనిచేసిన వారికి పార్టీలో ప్రభుత్వంలో కమిటీల్లో మంచి గుర్తింపు ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు, మహిళ నాయకురాలు, సీనియర్ నాయకులు, ఎన్ ఎస్ యు ఐ మరియు యూత్ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.





# సిద్దిపేటలో సై అన్న కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి నీలం

■ హోరెత్తిన హస్తం పార్టీ ఎన్నికల ప్రచారం
■ మార్మోగిన కాంగ్రెస్ జిందాబాద్ నినాదం
■ నీలం మధుకు పార్టీ శ్రేణుల ఘన స్వాగతం
■ పాల్గొన్న మంత్రి కొండా సురేఖ, మైనంపల్లి హనుమంతరావు

**పటాన్ చెరు,విశాలభారతి:**సిద్దిపేట ఇలాకలో మెదక్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నీలం మధు ఎన్నికల ప్రచారం హోరెత్తింది. పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా రెండో రోజు శుక్రవారం సిద్దిపేట నియోజకవర్గ కేంద్రంలో ప్రచారం నిర్వహించారు. స్థానిక బ్లాక్ ఆఫీస్ చౌరస్తా నుంచి ప్రారంభమైన ర్యాలీ ఓల్డ్ బస్టాండ్, నర్సాపురం క్రాస్ రోడ్, లాల్ కమాన్, గాంధీ విగ్రహం, ఇందిరాగాంధీ విగ్రహం, రూరల్ పోలీస్ స్టేషన్ మీదుగా కాంగ్రెస్ పార్టీ క్యాంపు ఆఫీస్ వరకు ప్రచార ర్యాలీని చేపట్టారు. రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి, మెదక్ పార్లమెంట్ ఇంచార్జి కొండా సురేఖ, మల్కాజిగిరి ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు, సిద్దిపేట ఇంచార్జి హరికృష్ణ, గజ్వేల్ ఇంచార్జీ తూముకుంట నర్సిరెడ్డి, దుబ్బాక ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి, ఎలక్షన్ రెడ్డి, యువజన కాంగ్రెస్ నాయకురాలు తూముకుంట ఆకాంక్ష హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి కొండా సురేఖ, ఎంపీ అభ్యర్థి నీలం మధు ప్రచార రథంలో అభివాదం చేస్తూ కాంగ్రెస్ పార్టీకి ఓటు వేయాలని ఓటర్లను అభ్యర్థించారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను వివరించారు. ముఖ్యంగా యువత ఒకసారి ఆలోచించి కాంగ్రెస్ పార్టీకి ఓటు వేయాలని కోరారు. దేశంలో, రాష్ట్రంలో కొన్ని పార్టీలు ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నాయని దుయ్యబట్టారు. ఆయా పార్టీల మాటలు నమ్మి మోసపోవద్దని, ఈ పార్లమెంటు ఎన్నికల్లో వారికి ఓట్ల ద్వారా తగిన గుణపాఠం చెప్పాలని మంత్రి కొండా సురేఖ పేర్కొన్నారు. మంత్రి సురేఖ, అభ్యర్థి నీలం మధుకు మహిళలు మంగళహారతులు పట్టారు. ఈ కార్యక్రమంలో సిద్దిపేట కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు టీ.శ్రీనివాస్ గౌడ్, గంప మహేందర్, కలీమొద్దీన్, సాకి ఆనంద్, బుచ్చిరెడ్డి, మార్క సతీష్, అత్తు ఇమామ్, లక్ష్మి, చక్రధర్ గౌడ్, దేవులపల్లి యాదగిరి, చిట్టి దేవేందర్ రెడ్డి, ఎస్టిడి శ్రీనివాస్, మీసం నాగరాజు, శ్రీనివాస్ రెడ్డి బొమ్మల యాదగిరి, దర్పల్లి చంద్రం, పార్టీ కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.



# కార్యకర్తలే పార్టీకి శ్రీరామ రక్ష

**కూకట్ పల్లి, విశాలభారతి:** కార్యకర్తల సమన్వయమే పార్టీకి శ్రీరామరక్ష అని కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ అన్నారు మూసాపేట డివిజన్లోని పార్టీ నాయకులు కార్యకర్తలతో బి మూసాపేటలో గురువారం రోజున ఆయన సమన్వయ కమిటీ సమావేశం ఏర్పాటు చేశారు ఈ సమావేశంలో రమేష్ మాట్లాడుతూ పార్టీ ఓటు తో పాటు న్యూట్రల్ ఓటర్స్ ను కూడా ఆకర్షించేలా నాయకుల నుంచి బూత్ ఏజెంట్ వరకు గట్టిగా కృషి చేయాలని సూచించారు కార్యకర్తలు,ఇంటి దగ్గర ఉన్న ఓటరును బూత్ దగ్గరకు తీసుకొచ్చి ఓటు వేయించుకునే బాధ్యత కార్యకర్తలదే అన్నారు. కార్యకర్తలు సూచించిన సూచన సలహాలను అధిష్టానం దృష్టికి తీసుకెళ్తానని బండి రమేష్ పేర్కొన్నారు సమావేశంలో నాయకులు పెంటయ్య, తూము శ్రీనివాస్, తూము ఎల్లారావు తూము వేణు, తూము సంతోష్, కొప్పిశెట్టి రాఘవేంద్ర, మనోజ్ ,నారాయణ, వెంకటేష్ ,చున్ను పాషా, తదితరులు పాల్గొన్నారు



# ఇంటర్ ఫలితాల్లో శ్రీ ఆదర్శ్ ఆధుర్స్

■ టాపర్స్ కు సత్కారం సామాజిక స్ఫూర్తితో విద్యా

**సికింద్రాబాద్ , విశాలభారతి:** బుధవారం ప్రకటించిన ఇంటర్మీడియట్ పరీక్ష ఫలితాల్లో సికింద్రాబాద్ లో గల శ్రీ ఆదర్శ్ జూనియర్ కళశాల ప్రథమ ,ద్వితీయ సంవత్సరాల విద్యార్థులు ఉత్తమ మార్క్స్ సాధించారు. ఈ సందర్భంగా కళశాల యాజమాన్యం ఆధ్వర్యంలో గురువారం కళశాలలో టాపర్స్ కు ఆత్మీయ సత్కారం నిర్వహించారు. ప్రథమ సంవత్సరంలో యం పీసీ లో బి శ్రవణి 470గాను 467 మార్క్స్ సాధించి రాష్ట్రస్థాయిలో రెండవ స్థానంలో నిలిచింది. ఇక యం.ఈసి లో 500 గాను అక్షజ్ 481 మార్క్స్ సాధించారు. బై .పీసీ లో హర్షిక 440 మార్క్స్ గాను 437 మార్క్స్ సాధించారు. ఈసిఈ లో రక్షిత 500 మార్క్స్ గాను 477 మార్క్స్ సాదించారు. ఇక సెకండ్ ఇయర్ యం.పీసీ లో 1000 మార్క్స్ గాను శర్వాణి 982 మార్క్స్ పొందారు. యం.పీసీ లో మరొక విద్యార్థిని సుదేష్న 982 మార్క్స్ పొందారు. వీరిని తల్లిదండ్రులు , సహా విద్యార్థులు సమక్షంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ప్రతిభ కనబరిచిన విద్యార్థులు తమ అనుభవాలు పంచుకున్నారు.



# కంటోన్మెంట్ లో స్పీడ్ పెంచిన కారు

**సికింద్రాబాద్, విశాలభారతి:** కంటోన్మెంట్ నియోజకవర్గంలోని 1వ వార్డులో బీఆర్ఎస్ ప్రచారం విజయ యాత్రను తలపించింది. బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి నివేదితన సాయన్న క్యాంపెయిన్ కు అద్భుత స్పందన లభించింది. కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షులు జక్కుల మహేశ్వర్ రెడ్డితో కలిసి నివేదిత ప్రచారం చేశారు. సెవెల్ టెంపుల్, చిట్టిరెడ్డి కాలనీ, చిన్నతోకట్ట, నక్కలపల్లి బస్తీల్లో ఇంటింటికీ తిరిగి ఓట్లను అభ్యర్థించారు. ఈ సందర్భంగా జనమంతా నివేదితకు నీరాజనాలు పలికారు. జై బీఆర్ఎస్ అంటూ నినదించారు. అప్పటికీ, ఇప్పటికీ .. ఎప్పటికీ సాయన్న కుటుంబానికే సంపూర్ణ మద్దతు ఉంటుందని ప్రకటించారు. సికింద్రాబాద్ కంటోన్మెంట్ నియోజకవర్గంలోని 3వ వార్డులో బీఆర్ఎస్ ప్రచారానికి జనం వెల్లువలా తరలివచ్చారు. మాజీ బోర్డు సభ్యురాలు అనితా ప్రభాకర్ తో కలిసి కంటోన్మెంట్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి నివేదిత సాయన్న ప్రచారం చేశారు. బాలంరాయితో పాటు పలు కాలనీల్లో ప్రచారం సాగింది. ఈ ప్రచారంలో మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఇంటింటికీ తిరిగి ప్రచారం చేసిన నివేదితకు జనం నుంచి మంచి స్పందన లభించింది. ఆడబిడ్డకే ఓటేస్తామంటూ జనమంతా తేల్చిచెప్పారు.



# ఇంటర్ ఫలితాల్లో అత్యధిక ర్యాంకులు సాధించిన ఐఎస్ఓ విద్యార్థులు

**సికింద్రాబాద్ ,విశాలభారతి :** తెలంగాణ రాష్ట్రంలో ఇటీవల విడుదలైన ఇంటర్మీడియట్ పరీక్ష ఫలితాల్లో ఐఎస్ఓ కళాశాల ఎంపీసీ, ఎంఈసి విద్యార్థులు సత్తా చాటారు. బుధవారం వెలువడిన ఫలితాల్లో ఐఎస్ఓ కళాశాల విద్యార్థులు అత్యధిక ర్యాంకులు సాధించడంతో మేనేజ్మెంట్ హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా శుక్రవారం తార్నాకలోని ఐఎస్ఓ కళాశాలలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులను డైరెక్టర్ డాక్టర్ టి. వినోద వెంకటస్వామి ఘనంగా సత్కరించి అభినందిస్తు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా డా. వినోద వెంకట స్వామి మాట్లాడుతూ. ఎంపీసీ, ఎం ఇ సి గ్రూప్ లకు చెందిన సన 950, అంజలి 937, శాలిని 915, నందిని 914, నవదీప్ 893, పిజ్జా సదాఫ్ 462, మానస 457 తోపాటు ఇతర విద్యార్థులు మంచి ర్యాంకులు సాధించారని తెలిపారు. మా కళాశాల రక్షణ, క్రమ శిక్షణ, చదువుతోపాటు మంచి ఫ్యాకల్టీ ఉండడంతోనే విద్యార్థులు రాణిస్తున్న మెరుగ్గా చురుగ్గా తయారవుతున్నారని చెప్పారు. విద్యార్థులకు ప్రత్యేక తరగతులు ,ఫ్యాకల్టీ అందించిన స్టడీ మెటీరియల్ తో విద్యార్థులు చక్కగా రాణిస్తున్నారని కొనియాడారు. కాలేజీలో చదువు పూర్తి అయిన తర్వాత వివిధ సంస్థలు ,పలు రంగాల్లో ప్లేస్మెంట్స్ ఇప్పించడం జరుగుతుందన్నారు. పిల్లలకు ఆస్తులు అంతస్తులు ఇవ్వలేకపోయినా విద్యను అందించే విధంగా తల్లిదండ్రులు కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డైరెక్టర్ రమాదేవి,డిన్ మనోహర్,ప్రిన్సిపల్ ప్రదీప, వైస్ ప్రిన్సిపల్ రాజేశ్వరితో పాటుఅధ్యాపకులు, ఉద్యోగులు, సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.





# కొల్చారంలో 'నీలం మధు' కార్నర్ మీటింగ్

■ యువత ఆలోచించాలి..ఉత్తములను ఎన్నుకోవాలి
■ కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి నీలం మధు

**పటాన్ చెరు(నర్సాపూర్),విశాలభారతి:**పార్లమెంటు ఎన్నికలలో యువత ప్రస్తుత రాజకీయాలపై ఒక్కసారి ఆలోచన చేయాలని మెదక్ ఎంపీ అభ్యర్థి నీలం మధు ముదిరాజ్ అన్నారు. నర్సాపూర్ నియోజకవర్గ ఎన్నికల ప్రచారంలో భాగంగా గురువారం రాత్రి కొల్చారం మండల కేంద్రంలో మెదక్ డిసిసి అధ్యక్షులు ఆంజనేయులుగౌడ్, మాజీ ఎమ్మెల్యే చిలుముల మదన్ రెడ్డి, నియోజకవర్గ ఇన్చార్జ్ ఆవుల రాజిరెడ్డి, నర్సాపూర్ మహిళ ఇన్చార్జి సుజాత సత్యం, సుహాసినిలతో కలిసి నిర్వహించిన కార్నర్ మీటింగ్ లో ఎంపీ అభ్యర్థి నీలం మధు ముదిరాజ్ ప్రసంగించారు. దేశంలో, రాష్ట్రంలోని పార్టీలు కొన్ని యువతను తప్పుదోవ పట్టిస్తున్నాయని పేర్కొన్నారు. దేశంలో పదేళ్లుగా అధికారంలో ఉన్న బిజెపి, రాష్ట్రంలో బీఆర్ఎస్ యువతను పట్టించుకున్న పాపాన పోలేదని విమర్శించారు. ఓట్ల కోసం లక్షల్లో ఉద్యోగాలు ఇస్తామని అసత్యపు ప్రకటనలు చేసి, ఆయా పార్టీలు పబ్బం గడిపాయని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీతోనే యువతకు మేలు జరుగుతుందన్నారు. ఆయా పార్టీకి ప్రజల పట్ల ఏమాత్రం చిత్తశుద్ధి లేదన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎల్లవేళలా పేదల పక్షాన నిలుస్తుందన్నారు. దేశానికి ఎన్నో త్యాగాలు చేసిన ఇందిరాగాంధీ కుటుంబం బడుగు బలహీన వర్గాల బిడ్డ అయిన తనకు ఎంపీ టికెట్ ఇవ్వడం పట్ల కృతజ్ఞతలు తెలిపారు. మెదక్ గడ్డ నుంచి గెలిచి ప్రధాని అయిన ఇందిరా గాంధీ చరిత్రలో చిరస్థాయిగా నిలిచారని, అలాంటి మెదక్ స్థానం నుంచి పోటీ చేస్తున్న తనను ఆశీర్వదించి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఎంపీగా గెలిపిస్తే ఈ ప్రాంతా అభివృద్ధి చేయడంతో పాటు యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు తన వంతుగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. తనను భారీ మెజారిటీతో గెలిపించి, పార్లమెంటుకు పంపాలని నీలం మధు ముదిరాజ్ ఓటర్లను అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మల్లేశం, ముఖ్య నాయకులు ప్రవీణ్ రెడ్డి, పెంటారెడ్డి, రంగంపేట సర్పంచ్ బండి రమేష్, చంద్రశేఖర్ రెడ్డి, గోవర్ధన్ రెడ్డి, వెంకట్ గౌడ్, శేఖర్, కృష్ణ గౌడ్, విజయ్ కుమార్ గౌడ్, వీరారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మే 10న సత్యదేవ్ కృష్ణమ్మ



సత్యదేవ్.. హీరోగా, వెర్సటైల్ యాక్టర్‌గా తనకుంటూ ఓ ప్రత్యేకమైన గుర్తింపును సంపాదించుకున్నారు. పక్కా కమర్షియల్ సినిమా అయినా, ఎక్స్ పెరిమెంటల్ మూవీ అయినా సత్యదేవ్ తనదైన యాక్టింగ్‌తో అలరిస్తుంటారు. ఎలాంటి బ్యాక్‌గ్రౌండ్ లేకున్నా, ఒక్కో మెట్టూ ఎక్కుతూ తానేంటో ప్రూవ్ చేసుకుంటున్నారు హీరో సత్యదేవ్. ఆయన నటించిన లేటెస్ట్ సినిమా 'కృష్ణమ్మ'. రా అండ్ రస్టిక్ బ్యాక్‌డ్రాప్ యాక్షన్ మూవీగా తెరకెక్కుతోన్న ఈ చిత్రం మే 10న గ్రాండ్ రిలీజ్ అవుతుంది. వి.వి.గోపాలకృష్ణ ఈ సినిమాకు దర్శకత్వం వహిస్తున్నారు. ప్రముఖ దర్శకుడు కొరటాల శివ సమర్పణలో అరుణాచల క్రియేషన్స్ పతాకంపై కృష్ణ కొమ్మలపాటి ఈ మూవీని నిర్మిస్తున్నారు. ఎన్నో సక్సెస్‌ఫుల్ చిత్రాలను ప్రేక్షకులకు అందించిన ప్రముఖ డిస్ట్రిబ్యూషన్ సంస్థలు మైత్రీ మూవీ మేకర్స్, ప్రైమ్ షో ఎంటర్‌టైన్‌మెంట్స్ సినిమాను విడుదల చేస్తున్నాయి. 'కృష్ణమ్మ' సినిమాలో సత్యదేవ్‌కి జోడీగా అతీరారాజ్ నటించారు. లక్ష్మణ్, కృష్ణ, అర్చన, రఘుకుంచె, నందగోపాల్ కీలక పాత్రల్లో నటించారు.ఇప్పటికే విడుదలైన 'కృష్ణమ్మ' మూవీ టీజర్, టైటిల్ సాంగ్, ఏమవుతుందో మనలో.., దుర్గమ్మ అనే లిరికల్ సాంగ్స్‌కు అమేజింగ్ రెస్పాన్స్ వచ్చింది. సత్యదేవ్‌ని సరికొత్త కోణంలో ఆవిష్కరించే చిత్రంగా 'కృష్ణమ్మ' నిలవనుంది. ఈ సినిమాకు కాల భైరవ సంగీతాన్ని, సన్నీ కూరపాటి సినిమాటోగ్రఫీని అందిస్తున్నారు.



# 'ఆ ఒక్కటీ అడక్కు' నుంచి మెలోడీ సాంగ్


అల్లరి నరేష్ ఔట్ అండ్ ఔట్ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ 'ఆ ఒక్కటీ అడక్కు' ప్రమోషన్ కార్యక్రమాలు జోరందుకున్నాయి. ఇటీవల విడుదలైన థియేట్రికల్ ట్రైలర్‌కు కూడా అద్భుతమైన స్పందన వచ్చింది. చిలకా ప్రొడక్షన్స్ బ్యానర్‌పై రాజీవ్ చిలక నిర్మాణంలో, నూతన దర్శకుడు మల్లి అంకం దర్శకత్వం వహించిన చిత్రాన్ని చూడాలనే ఉత్సాహాన్ని ప్రతి ప్రమోషనల్ కంటెంట్ పెంచింది. భరత్ లక్ష్మీపతి సహ నిర్మాత. అల్లరి నరేష్ సరసన ఫారియా అబ్దుల్లా కథానాయికగా నటిస్తోంది. మ్యూజికల్ ప్రమోషన్‌లలో భాగంగా, యూనిట్ సెకండ్ సింగిల్ హమ్మమ్మో‌ను విడుదల చేశారు, ఇది క్లాసికల్ బీట్‌లతో బ్లిస్ఫుల్ మెలోడీ. భాస్కరభట్ల అల్లరి నరేష్ భావాలను తెలియజేసే ఆకర్షణీయమైన సాహిత్యం అందించగా , యశస్వి కొండేపూడి తన చక్కని గానంతో ప్రత్యేక ఆకర్షణను తెచ్చారు. బ్యూటీఫుల్ కెమిస్ట్రీని పంచుకున్న అల్లరి నరేష్, ఫరియా అబ్దుల్లా ఎలిగెంట్ మూవ్స్ ఆకట్టుకున్నారు.

# పూజా బేబీ తగ్గదంతే..!



సౌత్ లో స్టార్డం ని ఎంజాయ్ చేస్తూ స్టార్స్ తో జత కడుతూ వచ్చిన పూజా హెగ్దే కెరీర్ సడెన్ గా డ్రాప్ అయిపోయింది. తనకు స్టార్ డం ఇచ్చిన టాలీవుడ్ లోనే ఆమెను ఎవరు పట్టించుకోకపోవడం జీర్ణించుకోలేకపోతుంది పూజా బేబీ. గుంటూరు కారం నుంచి బయటకు రావడమే ఆమె చేసిన పెద్ద తప్పనుకునేలా పరిస్థితి ఏర్పడింది. అటు బాలీవుడ్ లో కూడా పూజా హెగ్దేకి పెద్దగా అవకాశాలు లేవు. ప్రస్తుతం అక్కడ షాహిద్ కపూర్ తో దేవా సినిమాలో నటిస్తుంది. ఆ సినిమా పూర్తైతే అక్కడ ఖాళీ అయినట్టే. దేవా సినిమా కోసం కూడా పూజా హెగ్దే బాగా కష్టపడుతుందని టక్. ఇదిలా ఉంటే కొద్దిపాటి గ్యాప్ తర్వాత పూజా బేబీకి టాలీవుడ్ నుంచి పిలుపు వచ్చిందని చెబుతున్నారు. పాన్ ఇండియా సినిమాలో స్పెషల్ సాంగ్ కోసం అమ్మడిని సంప్రదించారట. ఎన్.టి.ఆర్, కొరటాల శివ కాంబినేషన్ లో వస్తున్న దేవర సినిమాలో ప్రత్యేక గీతం కోసం బుట్ట బొమ్మని తీసుకోవాలని మేకర్స్ నిర్ణయించుకున్నారట. అయితే రాక రాక వచ్చిన ఛాన్స్ కదా పూజా ఏమైనా తగ్గుతుందేమో అనుకున్నారు కానీ అమ్మడు మాత్రం స్పెషల్ సాంగ్ చేస్తా కానీ అడిగినంత రెమ్యునరేషన్ ఇవ్వాల్సిందే అని అంటుందట. సినిమాకు 3 కోట్ల దాకా తీసుకునే పూజా హెగ్దే స్పెషల్ సాంగ్ కోసం కూడా 2 కోట్ల దాకా డిమాండ్ చేస్తుందని టాక్. పూజా హెగ్దే సినిమాలు చేయకపోయినా సోషల్ మీడియా ఫోటోలతో అమ్మడిని తెలుగు ఆడియన్స్ ఫాలో అవుతున్నారు. తెలుగులో ఆమె క్రేజ్ కొనసాగుతూనే ఉన్న కారణంగా అమ్మడు అడిగిన 2 కోట్లు ఇచ్చేందుకు ఓకే అన్నారట. దేవర సినిమాలో స్పెషల్ సాంగ్ కూడా అదిరిపోతుందని అంటున్నారు. అనిరుద్ ఈ సాంగ్ విషయంలో స్పెషల్ కేర్ తీసుకుంటున్నాడట. సో ఎన్.టి.ఆర్ తో పూజా హెగ్దే స్పెషల్ సాంగ్ దాదాపు కన్ఫర్మ్ అయినట్టే. వీరిద్దరు కలిసి అరవింద సమేత సినిమాలో నటించారు. తారక్ తో స్పెషల్ సాంగ్ లో స్టెప్పులు వేయడం అంటే అది టఫ్ టాస్కే కానీ పూజా బేబీ ట్రై చేయాలని ఫిక్స్ అయ్యింది. దేవరతో మళ్లీ తెలుగులో కనిపించబోతున్న అమ్మడు ఇక మీదట ఇక్కడ ఎలాంటి ఛాన్స్ వచ్చినా చేయాలని అనుకుంటుంది. ఈ క్రమంలోనే నాగ చైతన్య నెక్స్ట్ సినిమాలో పూజా హెగ్దే సెలెక్ట్ అయ్యిందని చెప్పకుంటున్నారు. పూజా బేబీ తిరిగి తెలుగులో బిజీ అవ్వాలని ఆమె అభిమానులు కూడా కోరుతున్నారు.

# అనుపమ పరమేశ్వరన్
## 'పరదా' ఫస్ట్ లుక్ & కాన్సెప్ట్ వీడియో




రాజ్ & డికె నిర్మించిన "సినిమా బండి"తో ప్రశంసలు అందుకున్న దర్శకుడు ప్రవీణ్ కాండ్రేగుల తన రెండవ చిత్రంతో మరో ఆకర్షణీయమైన సినిమాటిక్ ఎక్స్ పీరియన్స్ అందించబోతున్నారు. శ్రీనివాసులు పివి, శ్రీధర్ మక్కువతో కలిసి విజయ్ డొంకాడ నిర్మాతలుగా ఆనంద మీడియా తన తొలి నిర్మాణంతో తెలుగు చిత్ర పరిశ్రమలోకి గ్రాండ్ ఎంట్రీని గుర్తించడానికి సిద్ధంగా ఉంది. సమంత, రాజ్ & డీకే సినిమా టైటిల్, ఫస్ట్ లుక్, కాన్సెప్ట్ వీడియోని లాంచ్ చేశారు. మహిళా కథానాయకుల చుట్టూ కేంద్రీకృతమై కథాంశంతో రూపొందుతున్న ఈ చిత్రంలో వెరీ ట్యాలెంటెడ్ అనుపమ పరమేశ్వరన్, వెర్సటైల్ దర్శనా రాజేంద్రన్, ప్రముఖ నటి సంగీత ప్రధాన పాత్రలు పోషిస్తున్నారు. ఆకట్టుకునే డ్రామాతో రూపొందుతున్న ఈచిత్రానికి "పరదా" అనే ఆసక్తికరమైన టైటిల్ లాక్ చేశారు. పరదా అంటే కర్టెన్. పరదా లేకుండా అనుపమ కనిపించిన ఫస్ట్ లుక్ పోస్టర్ అందరి దృష్టిని ఆకర్షిస్తోంది. అనుపమ సాంప్రదాయ దుస్తులలో, వోనితో ముఖాన్ని కప్పి ఉంచే మరికొందరు అమ్మాయిలతో పాటు నిలబడి కనిపిస్తుంది. అనుపమ తీక్షణంగా చూస్తోంది. ఆమె గత సినిమాలోలా కాకుండా డిగ్లామ్ పాత్రలో కనిపించనుంది. కాన్సెప్ట్ వీడియో విలేజ్ సెటప్‌లో దేవత విగ్రహాన్ని చూపుతుంది. 'యత్ర నార్యస్తు పూజ్యంతే రమంతే తత్ర దేవతా, యత్రైతాస్తు న పూజ్యంతే సర్వాస్తత్రఫలాః క్రియా, మనుస్మృతిలోని ప్రసిద్ధ శ్లోకం వినబడుతుంది. దీని అర్థం.. ఎక్కడ స్త్రీలు గౌరవించబడతారో, అక్కడ దేవతలు పూజింపబడతారు. స్త్రీలు ఎక్కడ అవమానించబడతారో, ఎంత శ్రేష్ఠమైనప్పటికీ ఆ చర్యలు ఫలించవు. శ్లోకం సినిమా ఇతివృత్తాన్ని వివరిస్తుంది. ఢిల్లీ, హిమాచల్ ప్రదేశ్, కొన్ని గ్రామాలలోని అద్భుతమైన ప్రదేశాలలో షూటింగ్ జరుపుకుంది. మేలో హైదరాబాద్‌లో షెడ్యూల్ చేయబడిన చివరి దశ షూటింగ్ కోసం టీం ఉత్సాహంగా సిద్ధమౌతోంది.



# అధునాతన టెక్నాలజీతో శ్రీ సారథీ స్టూడియోస్

హైదరాబాద్ లో తెలుగు సినిమాకు ఐకాన్ గా , ఇంకా చెప్పాలంటే మొట్ట మొదటి స్టూడియోగా శ్రీ సారథీ స్టూడియోస్ కు ఓ ప్రత్యేక గుర్తింపు ఉంది. అలనాటి సినిమాలు మొదలుకుని, నేటి సినిమాల వరకు ఎన్నెన్నో సినిమాలు ఇక్కడ షూటింగ్ జరుపుకున్నవే. మారుతున్న కాలానికి తగట్టు అధునాతన టెక్నాలజీతో అన్ని రకాల హంగులతో, ఈ స్టూడియోస్ ను తీర్చిదిద్దారు. ఈ నేపథ్యంలో తెలుగు రాష్ట్రాలలోనే అధునాతన డాల్బీ మిక్సింగ్, సౌండ్ డిజైన్ స్టూడియోలను శ్రీ సారథీ స్టూడియోస్ ప్రారంభించింది. కాగా శుక్రవారం ఆహ్లాదభరిత వాతావరణంలో పలువురు సినీ ప్రముఖుల సమక్షంలో ఈ స్టూడియోలో జరిగిన కార్యక్రమంలో డాల్బీ మిక్సింగ్ స్టూడియోను ప్రముఖ సినీ సంగీత దర్శకుడు ఎం.ఎం.కీరవాణి ప్రారంభించగా, సౌండ్ డిజైన్ స్టూడియోను ప్రముఖ సినీ సంగీత దర్శకుడు శేఖర్ చంద్ర ప్రారంభించారు. ఈ సందర్భంగా శ్రీ సారథీ స్టూడియోస్ చైర్మన్ ఎం.ఎస్ ఆర్.వి. ప్రసాద్ మాట్లాడుతూ, లోగడ ఈ స్టూడియోని మల్టీఫ్లెక్స్ థియేటర్స్ గా మార్చాలన్న ఆలోచన చేసి, ఆ తర్వాత విరమించుకున్నాం. సినీ స్టూడియోస్ గానే కొనసాగించాలని నిర్ణయించుకున్న అనంతరం షూటింగులకు కావలసిన అన్ని రకాల హంగులు, అలాగే నేటి కాలానికి పోటీపడేవిధంగా పోస్ట్ ప్రొడక్షన్స్ కు కావలసిన అధునాతన టెక్నాలజీని మా స్టూడియోలో అందుబాటులోకి తీసుకునివచ్చాం. మేము ఈ రోజు ఆరంభించిన డాల్బీ మిక్సింగ్, సౌండ్ డిజైన్ లు చాలా చాలా అధునాతనమైనవి. ఈ టెక్నాలజీని ఉపయోగించుకుంటూ మా స్టూడియోలో మొదలైన మొదటి సినిమా యంగ్ రెబల్ స్టార్ ప్రభాస్ నటిస్తున్న క్రేజీ సినిమా "కల్కి" అని చెప్పడానికి ఎంతో సంతోషిస్తున్నాం" అని అన్నారు. శ్రీ సారథీ స్టూడియోస్ డైరెక్టర్ కె.వి.రావు మాట్లాడుతూ, మా స్టూడియోలో షూటింగ్ ప్రారంభిస్తే,, పోస్ట్ ప్రొడక్షన్స్ తో సహా సినిమా మొదటి కాపీని సిద్ధం చేసుకునేంతవరకు కావలసిన ఎక్విప్ మెంట్ అంతా ఉందని అన్నారు. సినిమా అనగానే సౌండింగ్ కు ఉన్న ప్రాధాన్యం అంతాఇంతా కాదు. అందుకే అధునాతన టెక్నాలజీని మేము ప్రవేశపెట్టామని చెప్పారు.

# 'ఒదెల 2' గూస్‌బంప్స్ తెప్పిస్తున్న వర్కింగ్ వీడియో



మధు క్రియేషన్స్, సంపత్ నంది టీమ్‌వర్క్స్ ప్రతిష్ఠాత్మకంగా నిర్మిస్తున్న చిత్రం 'ఒదెల 2'. బ్లాక్ బస్టర్ ఫిల్మ్ మేకర్ సంపత్ నంది క్రియేటర్ గా, ఒదెల రైల్వే స్టేషన్ ఫేమ్ అశోక్ తేజ దర్శకత్వం వహిస్తున్నారు. మహా శివరాత్రి నాడు విడుదలైన 'భైరవి' నాగ సాధువుగా సూపర్ స్టార్ తమన్నా భాటియా ఫస్ట్ లుక్ పోస్టర్ తో సినిమాపై హైప్, అంచనాలు ఆకాశాన్ని తాకాయి. ఈ మల్టీ లాంగ్వేజ్ సూపర్ నేచురల్ విజువల్ వండర్ భారతదేశంలోని వివిధ అద్భుతమైన ప్రదేశాలలో తన మొదటి షూట్ షెడ్యూల్‌ని విజయవంతంగా పూర్తి చేసుకుంది. మహాదేవ్ పరమశివుని దివ్య ఆశీస్సులతో ఆయన పవిత్ర నివాసం వారణాసిలో మార్చిలో సినిమా షూటింగ్ ప్రారంభమైంది. ప్రారంభ షెడ్యూల్‌లో వారణాసి, హైదరాబాద్, భూధాన్ పోచంపల్లి, పోతారం, టంగటూర్ ప్రాంతాల్లో చిత్రీకరణ జరిపారు. రెండవ షూట్ షెడ్యూల్ ప్రస్తుతం హైదరాబాదు, చుట్టుపక్కల ప్రాంతాలలో జరుగుతోందని చిత్ర బృందం అనౌన్స్ చేసింది. ఈ షెడ్యూల్ 20-25 రోజుల పాటు జరుగుతుంది. సినిమాలోని ప్రధాన తారాగణం, కీలక సహాయ నటీనటులతో కొన్ని కీలక సన్నివేశాలను చిత్రీకరిస్తోంది యూనిట్. ఈ చిత్రంలో తమన్నా భాటియాతో కలిసి హెబ్బా పటేల్, వశిష్ట ఎన్ సింహ, మురళీ శర్మ, శ్రీకాంత్ అయ్యంగార్, ఇతర ప్రముఖ ప్రతిభావంతులతో సహా నటీనటుల నటిస్తున్నారు. కాంతార ఫేం అజనీష్ లోక్‌నాథ్ అద్భుతమైన స్కోర్‌తో తమన్నా పాత్రలోకి మారడాన్ని చూపించే వర్కింగ్ వీడియో గూస్‌బంప్‌లను అందిస్తుంది. ఓదెల మల్లన్న ఆశీస్సులతో రెండవ షూట్ షెడ్యూల్ జరుగుతుండగా, గొప్ప సినిమాటిక్ అనుభూతిని అందించే "ఒదెల 2" మేకింగ్ గురించి రెగ్యులర్ అప్‌డేట్‌లు చూస్తుంటే సినిమా విజువల్ వండర్ గా ఉండబోతుందని అర్థమౌతోంది.

# పూజా కార్యక్రమాలతో ఎస్ కే ఎస్ క్రియేషన్స్ 3 ప్రారంభం



ఎస్ కే ఎస్ ప్రొడక్షన్స్ నిర్మిస్తున్న కొత్త సినిమా ఇవాళ హైదరాబాద్ లో పూజా కార్యక్రమాలతో లాంఛనంగా ప్రారంభమైంది. హ్యూమన్ వాల్యూస్ ఉన్న ఎమోషనల్ లవ్ డ్రామాగా ఈ సినిమా తెరకెక్కనుంది. ఈ చిత్రాన్ని రాహుల్ శ్రీవాత్సవ్ ఐయ్యర్ ఎన్ నిర్మిస్తున్నారు. మురళీ అలకపల్లి దర్శకత్వం వహిస్తున్నారు. ఈ చిత్రానికి ఆంజనేయులు జక్క ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్ గా వ్యవహరిస్తున్నారు. ఈ చిత్ర ప్రారంభోత్సవ ముహూర్తపు సన్నివేశానికి దేవుడి పటాలపై సీనియర్ ఫిలిం జర్నలిస్ట్ ప్రభు క్లాప్ నిచ్చారు. మరో సీనియర్ ఫిలిం జర్నలిస్ట్ పర్వతనేని రాంబాబు కెమెరా స్విచ్ఛాన్ చేశారు. ఈ సందర్భంగా నిర్మాత రాహుల్ శ్రీవాత్సవ్ ఎన్ మాట్లాడుతూ - మా ఎస్ కే ఎస్ క్రియేషన్స్ సంస్థను 2019లో ప్రారంభించాం. మా ప్రొడక్షన్ నుంచి వస్తున్న మూడో చిత్రమిది. మా మొదటి సినిమా సక్సెస్ ఫుల్ గా కంప్లీట్ చేసుకున్నాం. రెండవ చిత్రాన్ని ఫిబ్రవరిలో మొదలుపెట్టాం. ప్రస్తుతం ఆ సినిమా రెగ్యులర్ చిత్రీకరణలో ఉంది. ఇవాళ మూడో సినిమాకు శ్రీకారం చుట్టాం. దర్శకుడు మురళి చెప్పిన కథ నచ్చి ఈ సినిమాను ప్రారంభించాం. ఇవాళ మా మూవీ పోస్టర్ కూడా రిలీజ్ చేశాం. 80 ఏళ్ల తెలుగు సినిమా చరిత్రలో ఎక్కడో ఒక దగ్గర ఈ సినిమా స్టోరీ పాయింట్ గురించి విని ఉంటారు. ఇది ఏ సినిమాకూ కాపీ కాదు. ఫ్రెష్ లవ్ స్టోరీ. ఈ కథను రెండు భాగాలుగా తెరకెక్కిస్తున్నాం. మూడు పాత్రల మధ్య సాగే టీనేజ్ లవ్ స్టోరీ ఇది. ముక్కోణపు ప్రేమ కథ అనే కంటే ప్రేమ, జీవితంలోని భావోద్వేగాలు ఆకట్టుకునేలా ఉంటాయని చెప్పవచ్చు. ఆ ప్రేమ ఎలా విజయ తీరం చేరిందనేది ఆసక్తికరంగా మా దర్శకుడు తెరకెక్కించబోతున్నారు. ఆగస్టు లేదా సెప్టెంబర్ లో సినిమాను మీ ముందుకు తీసుకొస్తాం. మీ అందరి సపోర్ట్ కావాలని కోరుకుంటున్నాం అన్నారు. దర్శకుడు మురళీ అలకపల్లి మాట్లాడుతూ - నేను కూడా మన మీడియా కుటుంబంలోని వ్యక్తినే. ఇవాళ దర్శకుడిగా ఇక్కడ కూర్చుని మీతో మాట్లాడుతుండటం సంతోషంగా ఉంది. గ్రామీణ నేపథ్యంగా సాగే ప్రేమ కథా చిత్రమిది. ముగ్గురు పర్సన్స్ మధ్యన జరుగుతుంది. ప్రొడ్యూసర్స్ కు ఈ కథ చెప్పగానే సబ్జెక్ట్ కొత్తగా ఉంది అని సినిమా నిర్మించేందుకు ముందుకొచ్చారు. ఒక మంచి మూవీ తో త్వరలోనే మీ ముందుకు వస్తాం అన్నారు.

Published by Rajini Pagilla on behalf of Keerthi Media House, Editor : Gaddam Shyam. RNI No APTEL/2010/32877.